ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 8 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 141 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## భద్రాచలంలో ఏకధాటిగా వర్షం

గోదావరిలో పెరుగుతున్న నీటిమట్టం



## బంగ్లాలో ఆగని
# హింసాకాండ

-వేటాడి వెంటాడి చంపుతున్న హసీనా వ్యతిరేకులు
-ఊచకోతకు గురైన 29మంది మృతదేహాల గుర్తింపు
-20మంది అవామీ లీగ్ నేతలుగా గుర్తింపు

**ఢాకా,ఆగస్ట్7:**
బంగ్లాదేశ్‌లో జరిగిన హింసా కాండలో ఇప్పటికే వందల మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంకా కోల్పోతు న్నారు. ఆందోళన కారులు హసీనా అనుచరులను, అక్కడి హిందువులను లక్ష్యంగా చేసుకుని ఊచకోతకు దిగుతున్నారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషఫయం ఈ విషయంలో ప్రముఖ ఆధ్యాత్మకవేల్ల జగ్గీవాసుదేవ్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మాజీ ప్రధాని షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్ నేతలకు మృత్యుపాశమైంది. ఆ నేతలను ఆందోళనకారులు వెంటాడి, వేటాడి ఊచకోత కోశారు.



## పాదయాత్రలో ప్రజల గుండె
# చప్పుడు విన్నా

-మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యా
-ఆదిలాబాద్‌ను గుండెల్లో పెట్టి చూసుకుంటా
-త్వరలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తాం
-ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నం
-ప్రతి రూపాయినీ జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నం
-హామీ ఇచ్చినట్టే ధరణి బంగాళాఖాతంలో వేశాం
-నిరుద్యోగులకోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం
-పిప్రిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**ఆదిలాబాద్,ఆగస్ట్7 (అక్షరం న్యూస్):**
ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో రూ. 20.50 కోట్లతో పలు అభివృద్ధి పనులకు భట్టి విక్రమార్క





## కొత్త సిటీ లక్ష్యంగా సిఎం రేవంత్ ప్రచారం



స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేసిన ప్రాంతంలోనే నిర్మాణం
అమెరికా పర్యటనలో దీనిపైనా సిఎం ప్రస్తావన

**హైదరాబాద్,ఆగస్ట్7 (అక్షరం న్యూస్):**
తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మరో కొత్త నగరాన్ని నిర్మిస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి దాన్నే చూపించి పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలను ఆహ్వాని స్తున్నారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు, వివిద పారిశ్రామికవేత్తల అవసరాలు, వారి సూచనలు, ప్రభుత్వ ఆలోచనలతో సరికొత్త పారిశ్రామిక విధానం తీసుకొస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారు. ఫ్యూచర్ సిటీని హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. అత్యాధునిక హంగులతో కాలుష్యానికి, ట్రాఫిక్ సమస్యల్లేకుండా ఈ సిటీ నిర్మించ బోతున్నట్టు వారికి వివరిస్తున్నారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ముచ్చెర్లలో ఏర్పాటు చేయబోయే పోర్ట్ సిటీని ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడున్న

## వినేశ్ ఫొగట్‌పై
# అనర్హత వేటు

-నువ్వెప్పడూ ఛాంపియన్‌వే
-ఓదారుస్తూ ప్రధాని మోడీ ప్రకటన
-పిటి ఉషతో కారణాలపై ఆరా



## బీజేపీలో బీఆర్ఎస్ విలీనం
# దుష్ప్రచారం

**ఇలాంటి వార్తల ప్రచారంపై కెటిఆర్ ఆగ్రహం**
**న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**



**హైదరాబాద్,ఆగస్ట్7(అక్షరం న్యూస్):**
బీజేపీలో బీఆర్ఎస్ విలీనం లేదు.. అలా తప్పుడు వార్తలు ప్రసారం చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు కేటీఆర్

## నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురుచూపులు

**స్థానిక ఎన్నికల వేళ పదవుల పందేరంపై ఆశ**
**సిఎం రేవంత్ విదేశీ పర్యటన నుంచి వచ్చాకనే స్పష్టత**

**హైదరాబాద్,ఆగస్ట్7(అక్షరం న్యూస్):**
నామినేటెడ్ పోస్టుల కోసం కాంగ్రెస్‌లో మళ్లీ ఆశావహులు ఎదురు చూస్తున్నారు. స్థానిక ఎన్నికలు రాబోతున్న తరుణంలో పలువురు పదవు కోసం ఎదురు చూస్తున్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌లోకి కొత్తగా వచ్చి చేరే వారిని కీలక పదువులు అప్పగించవద్దని చాలా మంది సీనియర్లు డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలో లేనప్పుడు చాలా మంది పార్టీ కోసం కష్టపడి పని చేశారని వారినే పరిగణలోకి తీసుకొవాలని



## అసమగ్రంగా జీవో 33 విడుదల

-లోకల్ తెలంగాణ విద్యార్థులకు తీరని నష్టం
-అడ్డదిడ్డంగా సర్కార్ నిర్ణయాలతో ఆందోళన
-మీడియా సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్,ఆగస్ట్7(అక్షరం న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల మన తెలంగాణ బిడ్డ.. మనకు నాన్ లోకల్ అవుతున్నాడని రేవంత్ రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. మెడికల్ అడ్మిషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 33 సమగ్రంగా లేదని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. మన తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం గుడ్డెద్దు చెనులో పడ్డట్టు ఉంది.



## 15న సీతారామ ప్రాజెక్టు
# ప్రారంభోత్సవం

-సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం
-వైరాలో లక్షమంది రైతులతో భారీ బహిరంగ సభ
-ఉత్తమ్ సారధ్యంలో కేబినేట్ సబ్ కమిటీ ఏర్పాటు



# బంగ్లాలో ఆగని హింసాకాండ

దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆ అవామీ లీగ్ నేతల మృతదేహాలు లభ్యమవుతుండటమే అందుకు నిదర్శనంగా కనిపిస్తోంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. బంగ్లాదేశ్ వ్యాప్తంగా 29 మంది మృతదేహాలను గుర్తించారు. అందులో 20 అవామీ లీగ్ నేతలవేనని మీడియా వెల్లడించింది. సాత్ఖిరా ప్రాంతంలో 10 మంది, కొమిల్లాలో 11 మంది దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. అశోక్తలాలో ఒక మూక మాజీ కౌన్సిలర్ ఎండీ షా ఆలం ఇంటికి నిప్పు పెట్టిందని ఒక ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. దాంట్లో ఐదుగురు టీనేజర్లతో పాటు మొత్తం ఆరుగురు సజీవ దహనమయ్యారు. నటోరె ప్రాంతంలో ఒక ఎంపీ

ఇంటికి నిప్పుపెట్టారు. ఆ ఇంట్లోని పలు గదులు, బాల్కనీలు, పైభాగంలో తాజాగా మృతదేహాలు లభ్యమయ్యాయి. ఆదివారం నుంచి తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయిన ఆందోళనకారులు అవామీ లీగ్‌తో సంబంధాలు ఉన్నవారిపై విరుచుకుపడ్డారు. వెంటాడి మరీ వారిని ఊచకోత కోశారు. సోమవారం కూడా ఈ హింసాకాండ కొనసాగింది. షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేశారని తెలియగానే.. ఆమె మద్దతుదారులపై దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనల్లో యువ నటుడు శాంతో, దర్శకుడైన అతడి తండ్రిని అతికిరాతకంగా చంపేశారు. నిరసనకారులు వీరిని చుట్టుముట్టి కర్రలతో కొట్టి చంపినట్లు స్థానిక పోలీసులు ధ్రువీకరించారు. ఈ నటుడు గతంలో హసీనా తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ బయోపిక్‌లో నటించడం గమనార్హం. ఢాకాలోని ప్రముఖ బంగ్లాదేశీ జానపద గాయకుడు రాహుల్ ఆనందో నివాసానికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. నిరసనకారులు దాడి చేయగానే రాహుల్ కుటుంబం అక్కడినుంచి పారిపోవడంతో వారు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం వారు రహస్య ప్రాంతంలో తలదాచుకున్నట్లు తెలుస్తోంది. జషోర్ జిల్లాలో అవామీలీగ్ నేతకు చెందిన హోటల్‌కు అల్లరిమూకలు నిప్పుపెట్టిన ఘటనలో 24 మంది సజీవ దహనమయ్యారు. మూడు వారాల ఆందోళనల్లో ఇప్పటివరకు ప్రాణాలు కోల్పోయినవారి సంఖ్య 440కి చేరుకుంది. సోమవారం ఒక్కరోజే 109 మంది మృతి చెందారు. ఇదిలాఉంటే.. రాజకీయ సంక్షోభం తలెత్తిన బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వానికి మహమ్మద్ యూనస్ నేతృత్వం వహించనున్నారు. ఆయన నోబెల్ శాంతి పురస్కార గ్రహీత. ప్రధానిగా ఉన్న షేక్ హసీనా వైదొలగాల్సి రావడంతో అధ్యక్షుడు మొహమ్మద్ షహబుద్దీన్ మంగళవారం ఉదయం పార్లమెంటును రద్దు చేశారు. తొలుత తాత్కాలిక పరిపాలన యంత్రాంగం ఏర్పాటుకు, తర్వాత కొత్తగా ఎన్నికలు నిర్వహించడానికి మార్గం సుగమం చేశారు. యూనస్‌ను సారథిగా నియమిస్తున్నట్లు మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఆయన ప్రకటన వెలువరించారు.

### బీజేపీలో బీఆర్ఎస్ విలీనం

# దుష్ప్రచారం

ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ పైన, విలీనం లాంటి ఎజెండా పూరిత దుష్ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలు, వ్యక్తులు వెంటనే ప్రజలకి వివరణ ఇవ్వాలి. లేదంటే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని కేటీఆర్ హెచ్చరించారు. 24 సంవత్సరాలుగా ఇలాంటి అనేక కుట్రలు, కుతంత్రాలు, కుట్రదారులను ఎదుర్కొన్న పార్టీ మాది. ఇవన్నీ దాటుకొని 24 ఏండ్ల పాటు నిబద్ధతతో, పట్టుదలతో అవిశ్రాంతంగా పోరాడి తెలంగాణ సాధించిన పార్టీ బీఆర్ఎస్. సాధించుకున్న తెలంగాణ సగర్వంగా నిలబెట్టుకొని, అభివృద్ధిలో అగ్రపథాన నిలిపాము అని కేటీఆర్ తెలిపారు. ఆత్మగౌరవం, అభివృద్ధిని పర్యాయపదాలుగా మార్చుకొని ఇతర రాష్ట్రాలకి ఆదర్శంగా ఉండేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాము. కోట్లాది గొంతుకలు, హృదయాలు తెలంగాణ ఆత్మగౌరవం, తెలంగాణ గుర్తింపు కోసం పోరాడుతున్నాయి కాబట్టే ఇది సాధ్యమైంది. ఎప్పటిలానే బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం నిలబడుతుంది.. పోరాడుతుంది. ఇప్పటికైనా అడ్డగోలు అసత్యాలను, దుష్ప్రచారాలను మానుకోవాలి. పడతాం, లేస్తం, తెలంగాణ కోసమే పోరాడుతాం? కానీ తలవంచం.. ఎన్నటికైనా ఎప్పటికైనా అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## భద్రాచలంలో ఏకధాటిగా వర్షం

**భద్రాచలం,ఆగస్ట్7(అక్షరం న్యూస్):**
భద్రాచలంలో ఏకధాటిగా వర్షం కురుస్తోంది. దీంతో పరిసర ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం వద్దకు భారీగా వరదనీరు చేరింది. అన్నదాన సత్రం పక్కనే ఉన్న డ్రైనేజీ పొంగిపొర్లుతోంది. పడమర మెట్ల వైపు మోకాలు లోతు నీరు చేరడంతో భక్తులు వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. కరకట్ట వద్ద లూయిస్‌ను మూసి ఉంచడంతో వర్షపునీరు డ్రైనేజీ గుండా గోదావరిలో కలవడం లేదు. దీంతో కాంప్లెక్స్‌లో వర్షపునీటితో పాటు మురుగు చేరింది. కరకట్ట విస్తా కాంప్లెక్స్ వద్ద ఉన్న మోటార్లను ఆన్ చేయడంతో మురుగునీటిని డంపింగ్ చేస్తున్నారు. సమీపంలోని దుకాణాల్లోకి వర్షపునీరు చేరడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. మరోవైపు భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం మళ్లీ క్రమంగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లోని ఇంద్రావతి వైపు నుంచి వరద చేరుతోంది. దీంతో నీటమట్టం పెరుగుతున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# కొత్త సిటీ లక్ష్యంగా సిఎం రేవంత్ ప్రచారం

మూడు సిటీల్లో భారీగా కాలుష్యం, ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నందున చాలా కంపెనీలు రావడానికి ఇబ్బంది ఎదురవుతోంది. అందుకే నాల్గో సిటీని తెరపైకి తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి పారిశ్రామికవేత్తలకు పరిచయం చేస్తున్నారు. అక్కడ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌తోపాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్టు పేర్కొంటున్నారు. మెడికల్, టూరిజం, స్పోర్ట్స్,సాఫ్ట్‌వేర్, ఫార్మా విభాగాలు అక్కడ ఎస్టాబ్లిష్ చేస్తామని వారికి హామీ ఇస్తున్నారు. న్యూయార్క్ లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో రేవంత్ రెడ్డి సమావేశ మయ్యారు. ఫార్మా, బయోటెక్, ఐటీ, టెక్నాలజీ, షిప్పింగ్, ఈవీ రంగాలకు చెందిన కంపెనీ ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, వారికి కావాల్సిన ఎమినిటీస్ గురించి చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే వారికి ఎలాంటి సమస్య రాకుండా చూస్తామని, కంపెనీ విస్తరణ ప్రక్రియను కూడా సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక్క హైదరాబాద్ కాకుండా తెలంగాణలోని చాలా జిల్లాలు పారిశ్రామిక ఎదుగుదలకు అవకాశాలు ఉన్నాయని వాటిని క్లస్టర్లుగా విభజించి ప్రగతిపథంలోకి తీసుకొస్తా మన్నారు రేవంత్. అందుకే పారిశ్రామికవేత్తలంతా తెలంగాణ వస్తే కలిసికట్టుగా పని చేసి అన్నిరంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌లో నిలుపుదామని పిలుపునిచ్చారు. అనంతరం పలు కంపెనీలు తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు ఒప్పందలపై సంతకాలు చేశాయి. అలాంటి వాటిలో బయో ఫ్యూయల్స్ తయారీ సంస్థ స్వచ్ఛ్ బయో ఒకటి. తెలంగాణ సెకండ్ జనరేషన్ సెల్యులోసిక్ బయో ఫ్యూయల్ ప్లాంట్‌ను ఏర్పాటుకు ఓకే చెప్పింది. తొలి దశలో వెయ్యి కోట్ల పెట్టుబడిలో ఎ÷-లాంట్

నిర్మించనున్నారు. ఈ ప్లాంట్ నిర్మాణంతో 500 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు లభించ నున్నాయి. తెలంగాణలో ఆర్సీసియం కంపెనీ తొలిసారిగా విస్తరించేందుకు ఓకే చెప్పింది. ఈ కంపెనీ రాకతో 500 మందికి ఉద్యోగ అవకాశాలు దొరబోతున్నాయి. హెచ్‌సీఏ హెల్త్‌కేర్ అనే సంస్థ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను హైదారాబాద్‌లో ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సంస్థ ఇప్పటికే 2024 మార్చిలో ఇంక్యుబేషన్ ఫెసిలిటీని స్టార్ట్ చేసింది. ట్రైజిన్ టెక్నాలజీస్ కంపెనీ హైదరాబాద్‌లో తమ ఏఐకు సంబంధించిన ఇన్నోవేషన్ అండ్ డెలివరీ సెంటర్‌ను ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. వచ్చే మూడేళ్లలో వెయ్యి మందికిపైగా ఉద్యోగులను నియమించుకోనుంది. ఆరు నెలల్లోనే కంపెనీ వర్క్స్ ప్రారంభం కానున్నాయి.

## 15న సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవం

**హైదరాబాద్,ఆగస్ట్7(అక్షరం న్యూస్):**
ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆగస్టు 15న ఈ ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని జలసౌధలో అధికారులతో కలిసి ఆయన నీటిపారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ ను ఈ నెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు ఉత్తమ్ పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ,సహాయ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీలు అనిల్ కుమార్, నాగేందర్ రావు, డిప్యూటీ ఈఎన్సీ శ్రీనివాస్ తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు గోల్కొండ కోటలో సీఎం రేవంత్ జెండా ఎగరేశాక హెలికాప్టర్ ద్వారా నేరుగా ఖమ్మం జిల్లా వైరాకు ముఖ్యమంత్రి చేరుకుంటారని ఉత్తమ్ తెలిపారు. అక్కడే భోజనాలు చేసి వైరాలో జరగనున్న భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొంటారని అన్నారు. అంతకుముందే సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్‌లను రేవంత్ ప్రారంభిస్తారని చెప్పారు. కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు చెప్పారు. ఉమ్మడి ఖమ్మం రైతుల కల త్వరలో నెరవేరబోతోందని ఆయన స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన ఆగస్టు 15న ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్‌లను జాతికి అంకితం చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా వైరాలో లక్ష మంది రైతులతో బహిరంగ నిర్వహిస్తామని తెలిపారు.

సభా స్థలాన్ని ఖమ్మం కలెక్టర్ ముజ్మమిల్‌ఖాన్, ఖమ్మం సీపీ సునీల్‌దత్ తదితరులతో కలిసి ఆయన ఇటీవల పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నాగార్జున సాగర్ ప్రాజెక్టు చరిత్రలోనే తొలిసారిగా ఆగస్టు 5న సాగర్ జలాలను విడుదల చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కవైపు కృష్ణా జలాలు, మరోవైపు గోదావరి జలాలు వైరా రిజర్వాయర్ సహా ఖమ్మం జిల్లాలో ఆగస్టు 15 నాటికి ప్రవహించ నున్నాయని తెలిపారు. అలాగే రైతు రుణమాఫీకి సంబంధించి కూడా సీఎం రేవంత్‌రెడ్డి వైరా సభలో స్పష్టమైన ప్రకటన చేస్తారని చెప్పారు.
ఆగస్టు 15న రైతు దినోత్సవంగా జరుపుకోబోతున్నామని వెల్లడించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సొంత ప్రాంతంలో సీఎం బహిరంగ సభ నిర్వహించేందుకు ఆయన కూడా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇదిలావుంటే తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. నీటి పారుదల శాఖ మంత్రి కుమార్ రెడ్డి చైర్మన్‌గా కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ, జల వనరులు, నది అభివృద్ధి/గంగా పునరుజ్జీవన శాఖ, జాతీయ ఫ్రేమ్‌వర్క్‌ను స్వీకరించడం, మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహణ కోసం జాతీయ ఫ్రేమ్ వర్క్‌పై పద్ధతులు, మార్గదర్శకాలను అధ్యయనం చేయడానికి, సిఫారసు చేయడానికి ఈ కేబినెట్ సబ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అంతేకాదు.. తెలంగాణలోని రిజర్వాయర్ల నిల్వ సామర్థ్యం పునరుద్ధరణ కోసం మంత్రులతో కమిటీ ఏర్పాటు చేశారు. తెలంగాణ నీటిపారుదల రంగా అభివృద్ధే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కేబినెట్ సబ్ కమిటీలో.. మంత్రులు సహా అధికారులు సభ్యులుగా ఉన్నారు. పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ఐ అండ్ సీఏడీ శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. నీటిపారుల రంగంపై ఈ కేబినెట్ సబ్ కమిటీ అధ్యయనం చేసి సిఫారసు చేయనుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీటిపారుదల శాఖ మంత్రివర్గ ఉప సంఘం ఆగష్టు 9వ తేదీన సమావేశం కానుంది. రాష్ట్రంలోని జలాశయాలు.. వాటి పరిస్థితి, పుణరుద్దరణ అంశాలపై పరిశీలన చేసి సిఫారసులు చేయనుంది. కేంద్ర జల వనరుల శాఖ సూచన మేరకు తెలంగాణ ప్రభుత్వం ఈ మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 9వ తేదీన ఉదయం 11 గంటలకు తొలి సమావేశం నిర్వహించనున్నారు.

# వినేశ్ ఫొగట్‌పై అనర్హత



న్యూఢిల్లీ,ఆగస్ట్7: పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగాట్ పతకం సాధిస్తుందని ఆశతో ఎదురుచూస్తున్న భారత అభిమానులకు షాక్ తగిలింది. 50 కేజీల విభాగంలో ఇవాళ రాత్రి ఫైనల్‌లో వినేశ్ తలపడాల్సి ఉంది. ఈ క్రమంలో ఆమె బరువును చూసిన నిర్వాహకులు 100 గ్రాములు అదనంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో వినేశ్‌పై అనర్హత వేటు వేస్తూ ఒలింపిక్ కమిటీ, రెజ్లింగ్ కమిటీ నిర్ణయం తీసు కున్నాయి. ఫైనల్ పోరులో పసిడి పతకం సాధిస్తుందన్న ఆశల వేళ ఈ వార్త కోట్లాది మంది భారతీయుల హృదయాలను ముక్కలు చేసింది. ఈ క్రమంలోనే అనర్హతపై ప్రధాని మోదీ స్పందిస్తూ వినేశ్‌ను ఓదార్చారు. వినేశ్.. నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్! నీ ప్రతిభ దేశానికి గర్వకారణం. భారతీయులందరికీ నువ్వు స్ఫూర్తిదాయకం. ఈ రోజు నీకు తగిలిన ఎదురుదెబ్బ ఎంతో బాధించింది. దీన్ని వ్యక్తం చేయడానికి నా దగ్గర మాటల్లేవు. కానీ,ఈ బాధ నుంచి బయటపడి నువ్వు బలంగా తిరిగి రాగలవని నేను నమ్ముతున్నా. సవాళ్లను ఎదిరించడం నీ నైజం. నీకు మేమంతా అండగా ఉన్నాం అని మోదీ భరోసానిచ్చారు. తాజా పరిణామాల వేళ భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. వినేశ్‌పై అనర్హతకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీసిన ప్రధాని.. దీన్ని సవాల్ చేసేందుకు భారత్‌కు ఉన్న అవకాశాల గురించి అడిగి తెలుసుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. వినేశ్‌కు ఉపయోగపడుతుందనుకుంటే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ వద్ద భారత్ నిరసనను బలంగా వ్యక్తపర్చాలని పీటీ ఉషకు సూచించినట్లు సమాచారం.

# అసమగ్రంగా జీవో 33 విడుదల

రాష్ట్ర భవిష్యత్‌ను, విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని సమగ్ర ఆలోచన లేకుండా అడ్డదిడ్డంగా వ్యవహరిస్తుంది. నిన్న మెడికల్ ఎంబీబీఎస్ అడ్మిషన్ల ప్రక్రియకు నోటిఫికేషన్ వచ్చింది. మన తెలంగాణ విద్యార్థులకు, భవిష్యత్ తరాలకు తీరని నష్టం చేసే విధంగా ఆ నోటిఫికేషన్‌లో నిబంధనలు ఉన్నాయి. అంటే మన పిల్లలే మనకు స్థానికేతరులుగా మారే ప్రమాదం ఉంది. కనీసం అధ్యయనం లేకుండా ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్లలో ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త నిబంధనలు విద్యార్థుల ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాలు అనే అంశాల మీద జరిగింది. నియామకాలకు సంబంధించి కేసీఆర్ ప్రభుత్వం మన ఆకాంక్షలను నిజం చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ నియామకాల్లో 60 శాతం లోకల్, 40 శాతం నాన్ లోకల్ రిజర్వేషన్లు ఉండే. 70 శాతం లోకల్, 30 శాతం నాన్‌లోకల్‌గా కూడా నింపేవారు. కానీ కేసీఆర్ శ్రద్ధ పెట్టి ఉద్యోగ నియామకాల విషయంలో రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ చేసి 95 శాతం లోకల్‌కు, 5 శాతం ఓపెన్ కోటాగా నిర్ణయించారు. జీవో నంబర్ 124.. 2018లో విడుదల చేశాం. దీని వల్ల రాష్ట్రంలో ఉద్యోగ నియామకాల్లో 95 శాతం ఉద్యోగాలు స్థానికులకు దక్కేలా రిజర్వేషన్లు సాధించాం. గతంలో 40 శాతం మంది పక్క రాష్ట్రం నుంచి వచ్చి ఓపెన్ కోటాలో ఉద్యోగాలు పొందేవారు. కానీ కేసీఆర్ రాష్ట్రపతి, ప్రధానిని కలిసి 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకు దక్కేలా సవరణలు చేశారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. విద్యాలయాల్లో ప్రవేశాల విషయంలో కూడా మనం సవరణలు చేసుకోవాల్సి ఉండే. కానీ స్టేట్ రీఆర్గనైజేషన్ యాక్ట్‌లో పదేండ్ల పాటు పాత పద్ధతి యథావిధిగా కొనసాగుతుందని చెప్పారు. అంటే 15 శాతం ఓపెన్ కోటా ఉందో.. ఆంధ్రాలో తెలంగాణ విద్యార్థులు, తెలంగాణలో ఆంధ్రా విద్యార్థులు 15 శాతం ఓపెన్ కోటాలో వెళ్లొచ్చని రాష్ట్ర విభజన చట్టంలో చెప్పారు. కాబట్టి మార్చలేకపోయాం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. డాక్టర్ కావాలని చాలా మంది పిల్లలు, వారి తల్లిదండ్రులు కలలు కంటుంటారు. ఆ విధంగా చదివిస్తారు. అలాంటి పిల్లల భవిష్యత్‌తో ఈ రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది. 2014కు ముందు తెలంగాణలో మొత్తం 2850 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే.. కేసీఆర్ వచ్చాక ఎంబీబీఎస్ సీట్ల సంఖ్యను 9వేలకు పెంచారు. ఈ ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. పెంచిన సీట్లు తెలంగాణ బిడ్డలకు దక్కేలా చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. తెలంగాణలో 2014లో 20 మెడికల్ కాలేజీల్లో 2850 సీట్లు ఉండే. ఈ సీట్లలో 280 సీట్లు ఓపెన్ కోటాలో ఉండే. కానీ మేం బాగా ఆలోచించి తెలంగాణ వచ్చిన తర్వాత 20గా ఉన్న మెడికల్ కాలేజీల సంఖ్యను 30 మెడికల్ కాలేజీలకు తీసుకెళ్లాం.
తెలంగాణ వచ్చిన నాటికి ఉన్న కాలేజీల్లో 15 శాతం ఓపెన్ కోటా పెడుతాం. మేం పెట్టిన కాలేజీల్లో మాత్రం ఓపెన్ కోటా ఇవ్వలేదు.. 100 శాతం మా పిల్లలకు సీట్లు ఇస్తామని చెప్పి జీవో తీసుకువచ్చాం.. దాంతో 520 సీట్లు తెలంగాణ పిల్లలకు అదనంగా దొరికాయి. గుడ్డిగా అదే జీవో ఫాలో అయితే కొత్త కాలేజీల్లో కూడా ఇతర రాష్ట్రాల వారు వచ్చేవారు. రాష్ట్రం ఏర్పడే నాటికి ఉన్న విద్యాలయాల్లో 15 శాతం కోటా ఉంటది.. కానీ తర్వాత ఏర్పడ్డ కాలేజీల్లో మా పిల్లలకు దక్కాలని జీవో సవరణ చేశాం అని హరీశ్‌రావు తెలిపారు.
ప్రయివేటు మెడికల్ కాలేజీల్లో బీ కేటగిరి సీట్లు ఉంటాయి. బీ కేటగిరిలో గతంలో దేశంలోని ఎక్కడి వారైనా చదివే అవకాశం ఉండేది. మేం పర్మిషన్ ఇచ్చిన కాలేజీల్లో ఇతరులు చదవడానికి వీల్లేకుండా బీ కేటగిరి సీట్లలో తెలంగాణ పిల్లలకు అడ్మిషన్లు ఇవ్వాలని జీవో సవరించి వెసులుబాటు కల్పించాం. 24 మెడికల్ కాలేజీల్లో బీ కేటగిరి సీట్లలో లోకల్ రిజర్వేషన్లు తేవడంతో 1071 సీట్లు దక్కాయి. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పెట్టిన కాలేజీల్లో 520 ఎంబీబీఎస్ సీట్లు, బీ కేటగిరిలో లోకల్ రిజర్వేషన్లతో 1071 సీట్లు దక్కాయి. తెలంగాణ పిల్లలు డాక్టర్లు కావాలి.. మన పిల్లలకు మేలు జరగాలనే తనపనతో ఈ పని చేశాం. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంబీబీఎస్ అడ్మిషన్లలో అనాలోచితంగా తెలంగాణ పిల్లలకు నష్టం జరిగేలా జీవో తీసుకొచ్చారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. 2024 జూన్ 2వ తేదీ నాటికి రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తి కావడంతో.. తెలంగాణ రాష్ట్రం స్థానికతను నిర్ధారించుకునేందుకు సొంత రూల్స్ ఫ్రేమ్ చేసుకునేందుకు అవకాశం దక్కింది. మన పిల్లలకు విద్యా ప్రవేశాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక సమగ్రమైన ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. స్థానికతను నిర్ధారించేందుకు నియమ నిబంధనలు తయారు చేయాలి. కానీ అలాంటిదేమీ చేయకుండా.. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ అడ్మిషన్స్ కోసం జీవో నంబర్ 33 ఇచ్చింది. చివరి విద్యాసంవత్సరం నుంచి నాలుగేండ్లు ఎక్కడ చదివితే అక్కడ లోకల్ అని చెప్పారు. అంటే 9 నుంచి 12వ తరగతి వరకు ఎక్కడ చదివితే అది లోకల్ అని పేర్కొన్నారు. ఇది ఆల్రెడీ 1979 జీవోలో ఉంది. 2017 జీవోలో కూడా అదే ఉంది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన జీవో 33 అసమగ్రంగా ఉంది. ఈ జీవో కారణంగా మన తెలంగాణ బిడ్డలు.. స్థానికేతరులుగా మారే ప్రమాదం ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురుచూపులు

చెప్పుకొచ్చారు. దీన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకత్వం కొత్తగా పార్టీలో చేరే వారికి మంత్రిపదవులు ఇవ్వడం లేదని తేల్చి చెప్పినట్టు సమాచారం. ఇన్ని రోజులు వివిధ కారణాలతో మూడు విషయాలపై దాటవేత ధోరణితో వచ్చిన కాంగ్రెస్‌కు ఇప్పుడు నిర్ణయం తీసుకోవాల్సిన టైం వచ్చింది. మరికొన్ని రోజుల్లో లోకల్ బాడీ ఎన్నికలు జరగనున్నాయి. అందులో కాంగ్రెస్ కార్యకర్తలు చురుగ్గా పనిచేయాలంటే వారిని ప్రోత్సహించాల్సి ఉందని అంటున్నారు నేతలు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి చాలా కీలక విషయాలపై నిర్ణయాన్ని వాయిదా వేస్తూ వచ్చారు. అందులో ఒకటి మంత్రి వర్గ విస్తరణ, రెండోది పీసీసీ చీఫ్ నియామకం, మూడోది నామినేటెడ్ పోస్టుల భర్తీ. ఈ మూడు విషయాల కోసం కాంగ్రెస్ నేతలు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత ఇదిగో విస్తరణ, అదిగో కొత్త పీసీసీ అంటూ రకరకాల లీకులు వచ్చాయి. కానీ అవేవీ నిజం కాదని తేలిపోయింది. అన్నింటికీ శ్రావణ మాసాన్ని ముహూర్తంగా చేసుకున్నారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ప్రస్తుతం అమెరికా టూర్‌లో ఉన్న రేవంత్ రెడ్డి స్వరాష్ట్రానికి వచ్చిన తర్వాత ఢిల్లీ వెళ్తారని తెలుస్తోంది. అధినాయకత్వంతో ఈ మూడు విషయాలపై తేల్చనుందని అంటున్నారు. ఇప్పటికే ఒక దఫా నామినేటెడ్ పదువులు భర్తీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇంకా కీలకమైన విభాగాలు ఉండనే ఉన్నాయి. వాటిలో కొన్నింటినీ రెండో దఫాలో ప్రకటిస్తారని అంటున్నారు. మంత్రివర్గ విస్తరణ, తెలంగాణ పీసీసీ చీఫ్ నియామకం, నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఎప్పటి నుంచో కసరత్తు జరుగుతోంది. వివిధ దఫాలు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్, ఇతర సీనియర్ నేతలు అధినాయకత్వంతో ఈ మూడు అంశాలపై చర్చించారు. ఇంతలో బీఆర్ఎస్ నుంచి కీలకమైన నేతలు కాంగ్రెస్‌లో చేరడంతో వారికి ఛాన్స్ ఇస్తారేమో అని మరికొందరు కంగారు పడి అధినాయకత్వానికి విన్నపాలు చేశారు.ఇప్పుడు ఇటు పీసీసీ చీఫ్‌గా అటు సీఎంగా రెండు పదవులను నిర్వహిస్తున్న రేవంత్‌కు నేతల సమన్వయం ఇబ్బంది మారుతోందని చెబుతున్నారు. అందుకే పీసీసీ చీఫ్ నియామకం కూడా తప్పనిసరికానుంది. ఖాళీగా ఉన్న ఆరు పోర్ట్‌పోలియోలకు మాత్రం భారీగా పోటీ ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. దాదాపు 15 మంది వరకు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారట. సామాజిక కోటాలు, స్థానికత అంశాలను తెరపైకి తీసుకొచ్చి మంత్రిగా అవ్వాలని తీవ్రంగా లాబీయింగ్ చేస్తున్నారని టాక్ నడుస్తోంది. కొందరు రేవంత్ రెడ్డితో ప్రయత్నాలు చేస్తుంటే మరికొంత మంది నేరుగా అధినాయకత్వంతోనే సంప్రదింపులు జరుపుతున్నారని సమాచారం. తెలంగాణ పీసీసీ చీఫ్ పదవి మాత్రం బీసీ, లేదా ఎస్సీ, ఎస్టీ సమాజిక వర్గానికి ఇవ్వాలని ఓ అభిప్రాయానికి వచ్చినందున ఆ సామాజిక వర్గ నేతలే లాబీయింగ్ చేసుకుంటున్నారు.

## పాదయాత్రలో ప్రజల గుండె

# చప్పుడు విన్నా



భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు తాను ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ప్రారంభించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చరిత్రాత్మకమని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో పిప్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతోనే తాను 32 రోజుల పాటు పాదయాత్ర చేశానని, ప్రజల గుండె చప్పుడు విన్నానని అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకునేందుక గతంలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేశాను. గత ఏడాది మార్చి 16న పిప్పిరి నుంచే పీపుల్స్ మార్చ్ ప్రారంభించాను. ఈ ఏడాది మార్చి 16న ఇక్కడే సభ పెట్టాలనుకున్నాం.. కానీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది. ఇవాళ జరిగే సభకు చాలా ప్రత్యేకత ఉంది. ఇక్కడి ప్రజల ఆశీర్వాదం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. నియోజకవర్గంలో 3,500 ఇళ్లకు తగ్గకుండా ఏడాదిలో 4.50లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ కింద ఇచ్చే మొత్తాన్ని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాం అని భట్టి విక్రమార్క అన్నారు. మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యానని భట్టి చెప్పారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ గుర్తున్నాయని, వాటిని ఒక్కొక్కటిగా కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. అప్పుడు చెప్పినట్టుగానే ధరణిని బంగాళాఖాతంలో వేశామని తెలిపారు. ధరణిపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని, దానిని సమూలంగా ప్రక్షాళన చేస్తామని వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతం కాదని అన్నారు. ఈ జిల్లాను తాను గుండెల్లో పెట్టి చూసుకుంటానని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నామని,ఆరు గ్యారెంటీల్లో అతి ముఖ్యమైన రుణమాఫీని అమలు చేశామని అన్నారు.
నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని చెప్పారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, 8 నెలల్లో 30 వేల కొలువులు భర్తీ చేశామని, అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ ను కూడా విడుదల చేశామని వివరించారు. ఆడ బిడ్డలకిచ్చిన మాటకోసం మహిళా తల్లులకు మొదటి రోజునే ఫ్రీ బస్ స్కీం ను ప్రారంభించామని చెప్పారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని భట్టి చెప్పారు. ఇందు కోసం ఒక్కో ఇంటికి రూ. 5 లక్షలు ఇవ్వనున్నట్టు ఆయన వివరించారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు ను నిర్మించి తీరుతామని అన్నారు రూ. 45 కోట్లు వెచ్చించి పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను ప్రారంభిస్తామని వివరించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పలువురు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భూసేకరణ భూములలో పంటలు పండించవద్దు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-భూ సేకరణ చెల్లింపులను వేగవంతంగా పూర్తి చేయాలి**
**-ఆర్బిట్రేషన్ ద్వారా రైతులకు మెరుగైన పరిహారం అందజేత**
**-వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి భూసేకరణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు -07 అక్షరం న్యూస్**
వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణ పనులు నెల రోజులలో ప్రారంభమవుతాయని, ఈ ప్రాజెక్టు కింద నిర్వహించిన భూ సేకరణలో భూములు కోల్పోతున్న రైతులు భూములలో వానాకాలం పంటలు సాగు చేయవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి భూ సేకరణ అంశం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి వరంగల్ మంచిర్యాల 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి మంథని, ముత్తారం, రామగిరి పరిధిలోని 16 గ్రామాలలో దాదాపు 1400 మంది రైతులకు చెందిన 500 ఎకరాల భూసేకరణ చేస్తున్నామని, ఇప్పటి వరకు 300 మంది రైతులకు 5 కోట్ల పరిహార సొమ్ము చెల్లింపు చేశామని అన్నారురైతులకు భూసేకరణ పరిహార సొమ్ము చెల్లింపులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు. ఆర్బిట్రేషన్ ప్రక్రియ ద్వారా రైతులకు మెరుగైన పరిహారం అందుతుందని, దాదాపు ఎకరానికి 20 లక్షల వరకు వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఆర్బిట్రేషన్ కు రైతులు ముందుకు వచ్చే విధంగా తహసీల్దార్లు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో గ్రామాల వారీగా సేకరించాల్సిన భూమి పై తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత భూమిని జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భూ సేకరణ కింద కోల్పోతున్న 500 ఎకరాలలో ప్రస్తుత వానాకాలం పంట సాగు చేయడానికి వీలు లేదని, ఈ భూములలో ఎటువంటి పంటలు వేయవద్దని, నెల రోజుల వ్యవధిలో జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, ఈ భూములలో పంట వేస్తే ఎటువంటి నష్టపరిహారం చెల్లించడం జరగదని, ఈ అంశాన్ని రైతుల కు స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం మంథనిలోని 50 పడకల మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో జరిగే ప్రసవాల సంఖ్య పెంచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వి. హనుమా నాయక్, సంబంధిత మండలాల తహసిల్దార్లు, ఆసుపత్రి తనిఖీలు గైనకాలజిస్ట్ డాక్టర్ స్రవంతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి.

**సబ్సిడీలతో ఉపాధి అవకాశాలను కల్పించాలి**



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), ఆగష్టు 7, అక్షరం న్యూస్.**
చేనేత కార్మికులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని పద్మశాలి సేవ సంఘం జిల్లా అడక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుర్ల లక్ష్మీనారాయణ లు కోరారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్, కనుకుల, తొగర్రాయి, ఓదెల కనగర్తి, మండలాల సంఘాల నేతలను, కార్మికులను, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, వస్త్రాలను తయారు చేస్తున్న నేతన్నలకు, సబ్సిడీలు అందించి,నేత కార్మికులకు గిట్టుబాటు ధర అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.నేసిన వస్త్రాలకు సరైన కూలీ లభించక నేత కార్మికులు ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని,అనేకమంది పద్మశాలీలు దుర్భర జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర కులాస్తులకు మాదిరిగా ప్రభుత్వాలు పద్మశాలి కులస్తులకు సబ్సిడీ అందించి, ఉపాధి అవకాశాలను కల్పించాలని కోరారు.రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా మూతపడిన చేనేత మగ్గాల సంఘాలను స్థానిక ప్రజాప్రతినిధుల సాకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నేతలు ఆడెపు అంబదాస్, కొండ సత్యనారాయణ, గాదాసు రవీందర్, దిడ్డి తిరుమల్ దాస్, గోలి శ్రీనివాస్, సిరిపురం అంజయ్య, తుమ్మ జనార్ధన్, ఆడపు చంద్రమౌళి, గుండాలక్ష్మీనారాయణ, మహిళా చేనేత కార్మికులు, నేతన్నలు, కనుకుల తొగరాయి కనపర్తి గ్రామ ప్రజలు పద్మశాలిలు పాల్గొన్నారు.

# రెండవ విడత దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయండి





**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఆగస్టు 7(అక్షరం న్యూస్)**
మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లోని రెండవ విడత దళిత బంధు లబ్ధిదారులు కలెక్టర్ యస్సీ కార్పోరేషన్ ఈడి ఎంపిడివో కార్యాలయంలో మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ యస్సీ కార్పోరేషన్ ఈడి ఎంపిడివో లకు లబ్ధిదారులతో కలిసి రాష్ట్ర దళిత బంధు సాధన సమితి సభ్యులు దుర్గం వేణు మండల అధ్యక్షులు దుర్గం మురళి నేత వినతి పత్రాలు అందజేశారు ఈసందర్భంగా దుర్గం వేణు మాట్లాడుతూ గత ప్రభుత్వం కలెక్టర్ ద్వారా ఎంపికైన దళిత బంధు లబ్ధిదారులు (గౌండింగ్ అయి అకౌంట్ తీసి ఉండడం జరిగిందన్నారు వారికోసం కేటాయించిన నిధులు జిల్లా కలెక్టర్ అకౌంట్ బడ్జెట్ జమ అయినవవి ఎన్నికల కోడ్ రావడం వల్ల ఆ(ప(కియను తాత్కాలిక గా నిలుపుదల చేసి నట్లు అప్పటి కలెక్టర్ తెలిపారన్నారు ప్రస్తుతం రెండో విడత దళిత బంధు నిధులను వెంటనే వారి ఖాతాల్లో వేసే విధంగా జిల్లా కలెక్టర్ చోరవ చూపాలని అడిషనల్ కలెక్టర్ యస్సీ కార్పోరేషన్ ఈడి ఎంపిడివో లకు వినతి పత్రాలు అందజేశారు ఈకార్యక్రమానికి లబ్ధిదారులు దుర్గం నారాయణ జనగాం వెంకన్న చేన్నూరి వెంకటేశ్వర్లు దుర్గం సాంబయ్య జనగాం రవి శోభాన్ బాబు చేన్నూరి శ్రీ నివాస్ సునారి సాంబయ్య దుర్గం సురేష్ తదితరులు పాల్గొన్నారు

# చినుకు పడితే,చిత్తడే...!

**-చదవాలంటే నడవాలి బురదలో...**
**-చదువు కొరకు తప్పక తిప్పలు**



**సూర్యాపేట/నేరేడుచర్ల/ఆగస్టు 07అక్షరం న్యూస్**



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని బీసీ సంక్షేమ వసతి గృహం బురద మయంగా మారింది.చినుకు పడితే చాలు ఆవరణ అంతా చిత్తడయి పోతుంది.దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు బురదలో నుండి ఇబ్బందులు పడుతూనే పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. విచిత్రం ఏమిటంటే...ఈ రోడ్డులో బిసి వసతి గృహం ఉన్న ఇండ్ల వరకు సీసీ రోడ్డు పోశారు.కేవలం మిగిలిన వసతి గృహం వరకు వదిలేశారు.అంత వరకు సిసి రోడ్డు పోయకుండా ఎందుకు వదిలేసారో అర్థం కాని పరిస్థితి. నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రంలో అత్యధికంగా విష జ్వరాలతో ఇబ్బందులకు గురి అవుతున్నారు ఇటువంటి తరుణంలో అయితే, వర్షాకాలంలో తీసుకోవలసిన ప్రధాన జాగ్రత్తలలో ఒకటి రోడ్డుపై నిలిచిన నీటికి దూరంగా ఉండటం. ఈ నీటి కొలనులు కనిపించే విధంగా శుభ్రంగా ఉన్నట్లు అనిపించవచ్చు కానీ అవి అనేక రకాల బ్యాక్టీరియాను కలిగి ఉంటాయి, ఇది అనేక వైరల్ ఇన్ఫెక్షన్ వ్యాధులు,ఫంగల్ ఇన్ఫెషన్లకు దారితీస్తుంది. కావున ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి వెంటనే బీసీ వసతి గృహం నుంచి, సరైన మంచి మార్గాన్ని వేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

# సుల్తానాబాద్ కోర్టు జడ్జిగా గణేష్.



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), ఆగష్టు 07, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జిగా దుర్గం గణేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గోదావరిఖని కోర్టు నుండి సుల్తానాబాద్ కోర్టుకు బదలీపై వచ్చిన గణేష్ కు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక న్యాయవాదులు ఆయనకు స్వాగతం పలికి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పడాల శ్రీరాములు ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్ తో పాటు ఏపీపీ శ్యాం ప్రసాద్, ఏజిపి ఆవుల లక్ష్మీరాజంతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల విధుల బహిష్కరణ



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఆగష్టు 07, అక్షరం న్యూస్.**
న్యాయవాద దంపతులపై పోలీసుల దాడికి నిరసనగా తెలంగాణ అడ్వకేట్ జే.ఏ.సీ పిలుపు మేరకు సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు బుధవారం కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు మాట్లాడుతూ ఓ కేసు విషయంలో జనగామ బార్ అసోసియేషన్ సభ్యులు గద్దల అమృతరావ్, ఆయన సతీమణి గద్దల కవిత లు జనగామ పోలీస్ స్టేషన్ వెళ్తే అక్కడి పోలీసులు న్యాయవాద దంపతులపై అమానుష పదజాలంతో తిట్టి వారిపై దాడి చేయడం, అలాగే కోర్టు ఆర్డర్లను అమలు చేయడంలో సిరిసిల్ల పోలీస్ ప్రదర్శించిన అలసత్వానికి, నిర్లక్ష్యానికి నిరసనగా న్యాయవాదులు విధులను బహిష్కరించినట్లు తెలిపారు. న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్ తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్‌కు శుభాకాంక్షలు తెలిపిన అల్లం వినోద్ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 7 అక్షరం న్యూస్**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శ్రీధర్ ను విజ్ఞన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా ఎం సి హెచ్ లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువతో సత్కరించడంతోపాటు పూల బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కలెక్టరేట్ ఎదుట న్యాయవాదుల నిరసన.



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 07 అక్షరం న్యూస్**
జనగామ బార్ అసోసియేషన్ సభ్యులు అమృత్ రావ్ కవిత లపై పోలీసుల దాడి సిరిసిల్లలో పోలీసులు కోర్టు ఉత్తర్వులను అమలు చేయనందుకు నిరసనగా సిరిసిల్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు పెద్దపల్లి బార్ అసోసియేషన్ మద్దతు ప్రకటించారు తెలంగాణ అడ్వకేట్ జెఏసి పిలుపు మేరకు బుధవారం పెద్దపల్లిలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు అనంతరం కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు కలక్టరేట్ డీసీపీ కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించారు కార్యక్రమాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు లకిడి భాస్కర్ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ న్యాయవాదులు పాల్గొన్నారు

# నూతన గ్రామ పంచాయతీల, నిర్మాణానికి నిధులు మంజూరు చెయ్యండి...!

## మండల సిపిఎం పార్టీ డిమాండ్.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగష్టు - 07 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలంలోని సుమారు 11 గ్రామాలకు గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీ నిర్మించుకోవాలని ఉద్దేశంతో నిధులు మంజూరు చేయడం జరిగింది. మండల కేంద్రం బోయిన్పల్లి తో పాటు రత్నంపేట, జగ్గరావుపల్లి, మర్లపేట, వెంకట్రావుపల్లి, మల్కాపూర్, కొత్తపేట, మాన్వాడ , రామన్నపేట, దుంద్రపెల్లి, మల్లాపురం,తదితర గ్రామాలకు నూతన గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించిన సందర్భంలో మరి గత ప్రభుత్వం జరిగిపోయి, నూతన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సందర్భంలో మరి ఆ నిధులు ఇప్పటివరకు విడుదల చేసి నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయకపోవడం మండలంలో ఇప్పుడున్న గ్రామాల పంచాయతీ అక్కడున్న గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎందుకంటే ఆ గ్రామపంచాయతీలో కనీసం ఐదుగురు కూడా కూర్చునే పరిస్థితి లేకుండా పోయింది. మరి ఆ గ్రామాల ప్రజలు నూతన గ్రామపంచాయతీలు ఏర్పడి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మరి మండల సిపిఎం పార్టీ పక్షాన యుద్ధ ప్రాతిపదికన ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో చొప్పదండి ఎమ్మెల్యే దృష్టికరించి సాధ్యమైనంత త్వరలో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, మరియు రత్నంపేట గ్రామస్తులు గొండా కిసాన్, కుంభం రాజయ్య, రాగల కనకయ్య, నూనె నరసయ్య, గంట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుగులోతు సైదా నాయక్ హఠాన్మరణం....



**సూర్యాపే/ నేరేడుచర్ల/ఆగస్టు 7 (అక్షరం న్యూస్):-**
నేరేడుచర్ల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుగులోతు సైదా నాయక్ హఠాన్మరణం చెందడంతో ఆయన పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంసూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమ్రరాజు వెంకట్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాసాని సైదులు రాజు యాదవ్ తదితరులు



# కథల పోటీ ఫలితాలు ప్రకటించిన అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 07 అక్షరం న్యూస్**
శ్రీరాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల కరీంనగర్ తెలుగు విభాగం మా సోషల్ వెల్ఫేర్ అసోసియేన్ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి కథల పోటీ ఫలితాలను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం విడుదల చేశారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో యువతను పెడదారి పట్టిస్తున్న మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఓదెల మండలం కొమిరె గ్రామానికి చెందిన కొత్తిరెడ్డి వినోద స్మారకంగా జాతీయ స్థాయి కథల పోటీ నిర్వహించడం అభినందనీయం అన్నారు పోటీల నిర్వాహకులు అసోసియేట్ ప్రొఫెసర్ డా కొత్తిరెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ ముంబాయి మద్రాసు ఆంధ్ర ప్రాంతాల నుండి మొత్తం 45 కథలు వచ్చాయని వాటిని పారదర్శకంగా మూల్యాంకనం చేసి ఫలితాలు వెళ్ళడించినట్లు తెలిపారు త్వరలో ఈ కథలను పుస్తక రూపంలో ముద్రిస్తామన్నారు గుడిపాటి వెంకట హేమలత ప్రథమస్థానం కృష్ణమాచార్యులు ద్వితీయ స్థానం గాజోజు నాగభూషణం తృతీయస్థానంలో నిలిచినట్లు ప్రకటించారు కాగా మరో ముగ్గురిని కన్సోలేషన్ బహుమతలకు ఎంపిక చేసారు ప్రథమ బహుమతి రూ.5000 ద్వితీయ బహమతి రూ.3000.తృతీయ బహుమంది రూ.2000 3 కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున వారికి అందిస్తామని అన్నారు.



# ఆధునిక సమాజ గత కాలపు ఆనవాళ్ళు ఆదివాసీ ప్రజలు...

**-సమిష్టి జీవన పద్ధతులు, సహాజీవనం, పారదర్శకతకు నిలువెత్తు సాక్షులు ఆదివాసులు...**
**-బ్రతుకు పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసులే...**
**-ఆదివాసులు నివశించే ప్రాంతాలు పుష్కలమైన సహజవనరులతో కళకళలాడుతుండేవి...**
**-ఆదివాసీ ప్రాంతాల్లో సహజవనరులు నేడు దోపిడీకి గురవుతున్నాయి...**
**-ఆదివాసుల హక్కులను పరిరక్షించాలి...**
**-జి. సక్రు ఏఐటిఎఫ్ రాష్ట్ర నాయకులు...**




**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు7/అక్షరం న్యూస్...**
ఆదివాసులు అడవితల్లి బిడ్డలుగా దశాబ్దాలుగా పోడు వ్యవసాయంతో బతుకుతున్నారు. విద్య, వైద్యం ఇంకా అందని ఆదివాసీల జీవితాలు చాలా దుర్భరంగా మారాయి. అతి పురాతన సనాతన ప్రజల (మూల వాసులు )తెగలు అంతరించిపోతున్నాయి. సాటి మానవులుగా అనేక దేశాలలో వారికీ తగిన గుర్తింపు, రక్షణ లేదు. ఆయా దేశాలలో కనీసపు చట్టాలు కూడా లేవు. ఫలితంగా వారు మానవులుగా జీవించడానికి పోరాడవలసిన స్థితి ఏర్పడింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఈ సనాతన ప్రజలను కాపాడవలసిన బాధ్యత మన పైన ఉందని అల్ ఇండియా ట్రైబల్ ఫోరం రాష్ట్ర నాయకులు జి. సక్రు అన్నారు. ఆదివాసులపై జరుగుతున్న దాడులు, వారి సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 9న ఆదివాసుల పోరాట దినం సందర్భంగా జరుగు కార్యక్రమాల జయప్రదం కోరుతూ మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం,చిన్నకిష్టపురం, నగరం తదితర గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం జరిగిన సదస్సులో ఏఐటిఎఫ్ ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం రాష్ట్ర నాయకులు జీ. సక్రు మాట్లాడుతూ, దేశంలో ఆదివాసి జనాభా 12 కోట్ల మంది ఉన్నారని, ఆదివాసులు 5, మరియు 6వ షెడ్యూల్ ఏజెన్సీ ఏరియాలో నివాసం ఉంటున్నారని, 20% కు పైగా భూభాగంలో విస్తరించి ఉన్నారని వీరి పాదాల కింద 80% ఖనిజ సంపద నిక్షిప్తమై ఉన్నదని జియో విద్యుత్ తో పాటు 42 రకాల ఖనిజాలు అత్యంత విలువైనవి ఇవి అంతర్జాతీయ మార్కెట్లో కోటాను కోట్ల ధర పలుకుతుందని ఈ సంపదను యావత్తు కార్పోరేట్ శక్తులు దోచుకో పోతున్నాయని ఈ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు .కార్పొరేట్ శక్తులు పార్లమెంటరీ హిందూత్వ నియంతృత్వ పాలకులు, మధ్య ఈశాన్య భారతంలోని ఆదివాసుల ఊచకోతకు కూడా వెనకాడడం లేదని, ఈ దాడులను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసి జాతి జాగృతం చేసి వారి మనుగడ కోసం పోరాడుతున్న వారిపై నిర్బంధాలు దాడులు చేస్తున్నారని, వారిపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ముఖ్యంగా గిరిజనుల సాగులో ఉన్న పోడు సాగుదారులకు పట్టాలివ్వాలని ఐదవ మరియు ఆరవ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసులకు స్వయం పాలిత మండలాలను ఏర్పాటు చేయాలని,షెడ్యూల్ ఏరియాలోని జల్ జంగిల్ జమీన్లపై ఆదివాసులకు పూర్తిస్థాయి చట్టబద్ధ హక్కులను కల్పించాలని, సీతారామ ప్రాజెక్టు ఎత్తిపోతల ద్వారా ఇచ్చే సాగునీరును భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల గిరిజనులను భూములకె సాగునీరుకే ప్రథమ ప్రాముఖ్యత నివ్వాలని ఈ మధ్య ఈశాన్య భారతంలోని ఆదివాసులపై జరుగుతున్న దాడులను ఊచకోతను నిలిపివేయలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆగస్టు 9న ఇల్లందు మండలం, గార్ల, గూడూరు మండల కేంద్రాల్లో మరియు ఏజెన్సీగ్రామాలలో ఆదివాసుల హక్కులను కాపాడాలంటూ సదస్సులు ర్యాలీలు నిర్వహించడంతోపాటు కొమరం భీమ్ విగ్రహాలకు నివాళులు అర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శేషయ్య, లక్ష్మీనారాయణ, కిషన్, రవి, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## దీనులకు సహాయం చేయాలని అమ్మ చెప్పింది



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 07 అక్షరం న్యూస్**
తన తల్లి మాటలను జ్ఞాపకం చేసుకుంటు రెండవ రెండవ వర్ధంతి రోజున పూర్తి వికలాంగుల పాఠశాలలో 25 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు యజ్ఞ ఎన్జైట్ సొసైటీ వ్యవస్థాపకుడు దేశ స్వేచ్ఛ పక్షపత్రిక సంపాదకీయుడు పల్లె శాంతిరాజు తన తల్లి కాంతమ్మ రెండవ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం పెద్దపల్లిలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల ఆశ్రమానికి 25 కేజీల బియ్యము నిత్యవసర వస్తువులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆదిత్య కిరణ్ అభి తదితరులు పాల్గొన్నారు

## అంగన్‌వాడి సెంటర్‌లో ఘనంగా తల్లిపాలు వారోత్సవాలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 07 అక్షరం న్యూస్:**
రామగిరి మండలంలోని ముస్త్యాల గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అన్న ప్రసన్న కార్యక్రమం చేసారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతకు డెలివరీ అయిన అరగంట మొదటగా వచ్చే ముర్రు పాల ప్రాముఖ్యతను గురించి వివరించడం జరిగింది. కేవలం తల్లిపాలు 6 నెలల వరకు ఇవ్వాలనీ,అనుబంధ ఆహారం ఇస్తూ తల్లిపాలను రెండు సంవత్సరముల వరకు కొనసాగించాలని వివరించారు. పిల్లల పెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. 6 నెలల నుండి బాబుకు అన్న ప్రసన్న కార్యక్రమం, గర్భిణీల బరువులు, ఎత్తులు చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పల్లె అనిత, హెచ్.ఈ.ఓ.ఏ సీతారామయ్య, ఏఎన్ఎం శోభరాణి, అంగన్వాడీ టీచర్స్ గందె సులోచన, సుందిళ్ల నాగమణి , ఆశ వర్కర్ నీలా, ఎం ఎల్ హెచ్ పి రూప, గర్భిణీ స్త్రీలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే "కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం"...!

**-గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి.**
**-గ్రామాలలో స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.**
**-సరైన పత్రాలు లేని 31 ద్విచక్ర వాహనాలు,గుడుంబా తయారీ సామగ్రి, కలప దుంగలుస్వాధీనం.**
**-వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి.**







**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 07 (అక్షరం న్యూస్):**
నేరాల నియంత్రణనే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుంది అని అందులో భాగంగానే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్. ఆదేశానుసారం బుధవారం రోజున ఉదయం చందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవునితండాలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి, గ్రామంలో సరైన ధ్రువపత్రాలు, నంబర్ ప్లేట్స్ లేని 31 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, సబంధించిన వాహన దారులకు సరైన పత్రలు చూపించి వాహనాలు తీసుకవెల్లచని,గ్రామంలో అక్రమ గుడుంబా తయారీకి కోసం నిల్వ ఉంచిన సామగ్రిని మరియు అక్రమ కలప దుంగలను స్వాధీన పర్చుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.అనంతరం ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి మట్లాడుతు... ప్రజల రక్షణ గురించి ప్రజలలో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం, ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. పట్టణ,గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసులకు,లేదా డయల్ 100 కాల్ కు చేసి సమాచారం అందించాలని వెంటనే చర్యలు చేపడతాం అన్నారు.గ్రామాల్లో యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో గంజాయి,గుడుంబా తయారీకి సంబంధించిన సమాచారం ఉంటే పోలీస్ వారికి అందించాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలల్లో,నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.ఐ వెంకటేస్వర్లు, ఎస్.ఐ ,శ్రీకాంత్, శేఖర్ రెడ్డి,అశోక్, పోలీస్ సిబ్బంది , డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ఘూతంతో ఆవు మృతి

### -రూ.60 వేల నష్టం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 07 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో బుధవారం విద్యుత్ ఘూతంతో ఆవు మృతి చెందింది. రైతు కొవ్వూరి సురేష్ కు చెందిన ఆవు గ్రామ శివారులోని పొలంలో మేతకు వెళ్ళింది. ఈ క్రమంలో అగ్రికల్చర్ ఫీడర్ ఎస్.ఎస్-6(63 కేవీ) ట్రాన్స్ఫార్మర్ వద్ద ఎర్తింగ్ వైర్ కు తాకి,విద్యుత్ ఘూతంతో అక్కడికక్కడే మృతి చెందింది. సూడి ఆవు మృత్యువాత పడడంతో రైతు కొవ్వూరి సురేష్ కన్నీటి పర్యంతమయ్యాడు. ఈ ఆవు విలువ సుమారు రూ.60 వేలు ఉంటుందని రైతు సురేష్ తెలిపారు. విద్యుత్ జే.ఎల్.ఎం తిప్పిరీ శెట్టి రమేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి, ఏ.ఈ కోర%శీ%ల్ల మహేందర్ రెడ్డి కి సమాచారం అందించారు. బాధిత రైతును విద్యుత్ అధికారులు ఆదుకోవాలని తాజా మాజీ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు కోరారు.

# నీటి నిల్వలను పూర్తి స్థాయిలో తొలగించాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ**
**-రోడ్ల పై ఉన్న గుంతలను పూడ్చి వేయాలి**




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 07 అక్షరం న్యూస్:**
స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం క్రింద నీటి నిల్వలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ రామగిరి మండలం రత్నాపూర్, పన్నూరు గ్రామాలలో జరుగుతున్న స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గ్రామాలలోని సోప్ కిట్లు, డంపింగ్ యార్డ్ , మురికి కాలువలో శుభ్రం చేయడం తదితర పనులను అదనపు కలెక్టర్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మురికి కాల్వలను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని, నీరు అధికంగా నిలిచే లోతట్టు ప్రాంతాలను గుర్తించి అక్కడ అవసరమైన ట్రెంచ్ లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు అధికమై సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, మన జిల్లాలో ఎక్కడ నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, ఇండ్లలో కూడా పాత కూలర్లు టైర్లలో, మీరు ఎక్కువ కాలం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోనేలా అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.గ్రామాలలో రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి వేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలో అవసరమైన చోట సామాజిక ఇంకుడు గుంతల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాల పరిసరాలను శుభ్రం చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, ఎంపీడీవో శైలజ రాణి సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం కోసం బాలింతలు, చిన్నారులకు వరద కష్టాలు

**-చినుకు పడితే చాలు...ఆసుపత్రి జలదిగ్బంధమే..**
**-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్..**



**భద్రాద్రి జిల్లా / కొత్తగూడెం/ ఆగస్టు 7 / అక్షరం న్యూస్ :**
ఉదయం నుండి కురుస్తున్న వర్షాలకు రామవరంలోని మాతాశిశు కేంద్రానికి రహదారి లేకుండా బాలింతలు,చిన్నారులు వైద్యం కోసం ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు. వరదల వల్ల బాలింతలు, చిన్నారులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని ఆయన ఆసుపత్రి వద్దకు బుధవారం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో ఉన్న ఏకైక మాతాశిశు కేంద్రానికి రోజు సుమారు రెండు వందల మంది వైద్య సేవల కోసం వస్తుంటారని,అదేవిధంగా జిల్లాలో ఏకైక ఆసుపత్రి కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి గర్భిణీలు ఇక్కడకి వచ్చి డెలివరీలు చేపించుకుంటారని తెలిపారు.బుధవారం ఉదయం నుండి కురుస్తున్న వర్షాలకు ఆసుపత్రిలో ఉన్న రోగులు బయటకు వెళ్ళడానికి, బయట నుండి రోగులు లోపలకు రావడానికి రహదారి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.వంతెన మీదకు మోకాళ్ళ లోతు నీళ్ళు చేరడంతో రోగులు నానా ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని విమర్శించారు. కోట్ల రూపాయల నిధులు వెచ్చించి నిర్మించిన ఆసుపత్రి చిన్నపాటి వర్షానికే రహదారి లేకుండా వుండటం అంటే పాలకులకు, అధికారులకు పేద ప్రజల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతోందన్నారు.తక్షణమే ప్రభుత్వం,జిల్లా అధికారులు స్పందించి భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జమల్ పాషా,మురళి,సయ్యద్ పాషా,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలి

## పోస్టల్ కార్డు ద్వారా సిఎం రేవంత్ రెడ్డికీ గాయత్రి విద్యార్థులు మరియు అధ్యాపకుల విన్నపం

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 07 అక్షరం న్యూస్**
గత ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు స్కాలర్షిప్ మంజూరు చేయలేదని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రీ డిగ్రీ పీజీ కళాశాలకు చెందిన బిఎస్సి బీకాం మరియు పిజి ఎం కామ్ విద్యార్థులు గత మూడు సంవత్సరాలుగా 2021- 22, 2022 - 23, 2023 - 24) స్కాలర్షిప్ ఆర్టిఎఫ్, ఎంటిఎఫ్ మంజూరు కాలేదని మాకు ఎగ్జామ్ ఫీజెస్ మరియు ప్రాక్టికల్ రికార్డ్స్, టెక్స్ట్ బుక్స్ మరియు ఇతర ఫీజులు మాపై మోయలేని భారం పడుతుందని ఈ యొక్క ప్రజా ప్రభుత్వం లోనైన మాకు సకాలంలో స్కాలర్షిప్ ఆర్టీఎఫ్ మంజూరు చేసి మా విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా విద్యార్థులు పోస్ట్ ఆఫీస్ కార్యాలయానికి వెళ్లి ఉత్తరాలు పోస్ట్ చేయడం జరిగింది అదేవిధంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని గత రెండు సంవత్సరాలుగా ఫీజుల బకాయిల వల్ల మేనేజ్మెంట్ సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వల్ల మేము అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని మా కుటుంబ పోషణ భారంగా మారుతుందని నిరుద్యోగాలు పెరిగిపోతున్నాయి దయచేసి సకాలంలో ఈ ప్రభుత్వమైనా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించి మమ్మల్ని ఆదుకోవాలని సీఎంకి విన్నపపత్రం పోస్ట్ చేయడం జరిగింది.



# పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక ద్రుష్టి సారించండి



**మున్సిపల్, పంచాయతిరాజ్ శాఖల అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని...**

భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/ఆగష్టు07/అక్షరం న్యూస్ : విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు రోగాల భారినపడే పరిస్థితులు నెలకొనడంతో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మున్సిపల్, పంచాయతిరాజ్ శాఖల అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణపై అలసత్వం వహిస్తే సహించేదిలేదని, అవసరమైతే పారిశుద్ధ్య సిబ్బంది సంఖ్యను పెంచి పనులు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని, విషజ్వరాలు ప్రభలే ప్రాంతాలు, గ్రామాలు గుర్తించి తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా పరిస్థితిని అదుపులోకి తేవాలన్నారు. మున్సిపల్, పంచాయతి రాజ్ శాఖలతోపాటు వైద్య ఆరోగ్య శాఖా అధికారులు, సిబ్బంది ప్రజా క్షేత్రాల్లో వుండి సేవలు అందించాలన్నారు. వర్షాలు, వరదల కారణంగా నిర్వాసితులుగా మారె పేదలకు యుద్ధప్రాతిపదికన పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలని, అందుకోసం ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా ఉపేక్షించేదిలేదన్నారు.

# పాఠశాల సముదాయాలను బలోపేతం చేయాలి. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- ప్రతి నెల పాఠశాల సముదాయాల సమావేశాలు నిర్వహించాలి
- పాఠశాల సముదాయాల పనితీరు మెరుగుపరచడం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు -07 అక్షరం న్యూస్

జిల్లాలో ఉన్న 36 పాఠశాల సముదాయాలను బలోపేతం చేయాలని, పాఠశాల సముదాయాల్లోని పాఠశాలల పనితీరు మెరుగుపరిచే దిశగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాల సముదాయాల పనితీరు మెరుగుపరచడం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పాఠశాల సముదాయాల ప్రధానోపాధ్యాయులు వారి పరిధిలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లోనే విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లోనే విద్యార్థుల అభ్యాసన సామర్థ్యం మేరకు ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధించే విధంగా అవసరమైన సలహాలు సూచనలు అందజేయాలని, పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు వారి పరిధిలోని పాఠశాలలను సందర్శిస్తూ అక్కడ విద్యాబోధనను పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి నెల పాఠశాల సముదాయం పరిధిలోని పాఠశాలల పని తీరు పై రివ్యూ సమావేశం నిర్వహించుకోవాలని, ఈ సమావేశాల్లో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను అంచనా వేస్తూ ఎప్పటికప్పుడు నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి, జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి పీఎం షైక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకతాయి ఆట కట్టించిన మహిళ

- వెంటపడ్డాడని చెట్టుకు కట్టేసి చితకబాదుడు
- చెప్పుతో కొడతూ బుద్ధి చెప్పిన మహిళ



పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 7 అక్షరం న్యూస్

ఓ ఆకతాయి యువకుడు వెంటపడుతూ అసభ్యకరంగా ప్రవర్తిం చడంతో విసుకు చెందిన మహిళ తనదైన రీతిలో తగిన బుద్ధి చెప్పింది. చెట్టు కట్టేసి చెప్పుతో కొడుతూ ఇలాంటి పనులు మళ్లీ చేస్తావా అని హెచ్చరిస్తూ తన తడాఖా చూపింది. ఇక మహిళల వెంట ఆకతాయిలు పడాలంటే భయపడేలా తనదైన రీతిలో సమాధానమిచ్చింది ఓ మహిళ. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో ఓ మహిళ వెంట పడి వేధింపులకు గురిచేస్తున్న యువకుడి ని చితకబాదిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. రోడ్డు వెంట వెళ్తున్న ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఆకతాయికి తగిన శాస్తి జరిగింది. సదరు యువకుడ్ని చెట్టు కట్టేసి చెప్పు కొట్టి మళ్లీ ఇలాంటి చర్యలు పాల్పడితే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించింది. అందరు చూస్తుండగానే యువకుడ్ని చెప్పుతో కొడుతూ ఆ మహిళా చేసిన సాహసాన్ని అందరూ అభినందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వేధింపులకు పాల్పడ్డ యువకుడుని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు.కొంతమంది ఆకతాయిలు వల్ల తాము అవసరాల నిమిత్తం రోడ్డు వెంట తిరగడానికి భయపడాల్సి వస్తుందని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే పోకిరిలా ఆట కట్టించేందుకు మహిళలే తగిన బుద్ధి చెప్పడానికి సాహసం చేయడం ప్రారంభించారు.

# లిఆనంది అమృత్ తుల్యం టీ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఆగస్టు 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్.టి.పి.సి లో బుధవారం ఆనంది అమృత్ తుల్యం టీ షాప్ ను రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అసిఫ్ పాషా భరత్ గౌడ్ కిషన్ రెడ్డి మడిపల్లి మల్లేష్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టు మదనయ్య కుటుంబానికి అండగా ఉంటా ...ఎమ్మెల్యే మక్కాన్సింగ్



జ్యోతి నగర్ ఆగస్టు 7 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

ప్రముఖ సీనియర్ విలేకరి నాయిని మదునయ్య కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే మక్కాన్సింగ్ అన్నారు. గురువారం ఉదయం వారింట్లో ఆత్మహత్య చేసుకొని చనిపోయిన మధునయ్య, పార్థీవ దేహాన్ని చూసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు..

ఈ సందర్భంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ గోదావరిఖనిలో సీనియర్ జర్నలిస్ట్ నాయిని మదునయ్య నాకు ఆప్తులు, వారు లేరన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నాను, తను చనిపోయి ముందు వరకు కూడా తన వృత్తిని కొనసాగించిన గొప్ప మనస్తత్వం గల మధునయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేయడంతో పాటు, తప్పకుండా ఆ కుటుంబానికి నేను అండగా ఉంటానని అన్నారు..ఎమ్మెల్యే గారి వెంట కొలిపాక సుజాత మారలే రాజిరెడ్డి బాలరాజు రాము కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, నాయకులు %ఓ% తదితరులున్నారు.

# మొట్లపల్లి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఆగస్టు 7 అక్షరం న్యూస్:

మండలంలోని మొట్లపల్లి గ్రామంలోని 2వ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గర్భిణీ స్త్రీలు,బాలింతలకు తల్లిపాల విశిష్టత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్నపిల్లల బరువు ఎత్తును,కొలతలు వేశారు.శిశువు పుట్టిన వెంటనే ముర్రపాలు పట్టించాలని,తద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని అవగాహన కల్పించారు.గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన ఆహారంపై వారు పలు సూచనలు చేశారు.అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు,6సంవత్సరాల పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిస్ సూపర్వైజర్ సావిత్రి,అంగన్వాడీ టీచర్లు భారతి, సుజాత,దేవేంద్ర, ఆయాలు,గర్భిణీలు,బాలింతలు,తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# ప్రతి రోజు కనీసం 120 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఎన్.సి.డి స్క్రీనింగ్ సజావుగా నిర్వహిస్తూ అవసరమైన వారికి చికిత్స అందజేయాలి
- ఆర్.బి.ఎస్.కే సేవలు , ఎన్.సి.డి సర్వే పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్




పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు -07 అక్షరం న్యూస్

జిల్లాలో ఉన్న ఆర్.బి.ఎస్.కె వాహనాల ద్వారా ప్రతిరోజు కనీసం 120 మది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆర్.బి.ఎస్.కే సేవలు , ఎన్.సి.డి సర్వే పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మన పెద్దపల్లి జిల్లాలో మొత్తం 10 ఆర్.బి.ఎస్.కే వాహనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి వాహనంలో వైద్యులు, ఫార్మసిస్ట్, ఏఎన్ఎం బృందంగా ఏర్పడి జిల్లాలోని వివిధ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలను సందర్శిస్తూ పిల్లల ఎదుగుదలను, వారి ఆరోగ్యానికి సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు.

జిల్లాలో అందుబాటులో ఉన్న వాహనాలతో ప్రతి రోజు కనీసం 120 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, వివిధ రకాల చికిత్సలు అవసరం ఉన్న పిల్లలను ఆసుపత్రి రిఫర్ చేసి ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. గుండె, కాలేయం సంబంధిత సమస్యలు ఉన్న పిల్లలకు హైదరాబాదులో చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్.సి.డి స్క్రీనింగ్ క్రింద మన జిల్లాలో 30కి పైగా వయసు గల జనాభాను స్క్రీనింగ్ పక్కాగా చేయాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఏఎన్ఎం ఆధ్వర్యంలో ఎన్.సి.డి స్క్రీనింగ్ సజావుగా నిర్వహించి బీపి, షుగర్ గుర్తించిన రోగులకు వైద్యాధికారి సూచనల మేరకు అవసరమైన చికిత్స చేయాలని, బీపి, షుగర్ లెవెల్స్ సాధారణంగా ఉండేందుకు వాడాల్సిన మందులను పంపిణీ చేసి వారిని రెగ్యులర్ గా ఫాలోఅప్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఐసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ డిక్లరేషన్ ను ప్రభుత్వం అమలు చేయాలి...!






ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంతి మహేష్.

రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, ఆగస్ట్ - 07 (అక్షరం న్యూస్):

ఎన్నికల హామీలలో ప్రకటించిన ఎస్సీ డిక్లరేషన్ను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంతి మహేష్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ డెకరేషన్ అమలు చేయాలని కోరుతూ వేములవాడలో ధర్నా నిర్వహించి, తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంతి మహేష్ మాట్లాడుతూ ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అంబేద్కర్ అభయ హస్తం పేరుతో ప్రతి కుటుంబానికి 12 లక్షల రూపాలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 750 కోట్లు కేటాయించాలని, ఎస్సీ హాస్టల్స్ పున నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి పిన్నిటి హనుమాన్లు, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి రేగుల రాజ్ కుమార్, వివేక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి . రామగుండం తొలి ఉద్యోగి రాజారావు సేవలు మరువలేనివి



**నివాళులు అర్పించిన మాజీ ఎన్టీపీసీ ఉద్యోగుల సంఘం**

జ్యోతి నగర్ ఆగస్టు 7 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం ఎన్టిపిసి ప్రాజెక్ట్ తొలి దశ నిర్మాణ ప్రారంభంలో మొట్టమొదటి ఇంజనీరుగా రాజారావు ఉద్యోగంలో చేరి ప్రాజెక్టు పదివేల ఎకరాల భూసేకరణతో పాటు అనేక బాధ్యతలను విజయవంతంగా చేపటన గొప్ప అధికారి అని ఎన్ టి పి సి పదవి విరమణ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఏ రామకృష్ణ అన్నారు. ఆయన మృతి కి రేవా ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించినట్లు తెలిపారు. ఎన్టిపిసి సంస్థ ఆవిర్భవించి 1975లో దక్షిణాది రాష్ట్రాల్లో ఎన్ టి పి సి ఏర్పాటు కోసం రామగుండం అనువైన ప్రాంతమని రాజారావు అప్పటి ప్రభుత్వానికి నివేదిక అందించారు. ఇదే క్రమంలో ఇక్కడ ప్రాజెక్ట్ ఏర్పాటుకు అనుమతి లభించడంతో తొలి దశ 200 మెగా వాట్లకు కు చెందిన మూడు విద్యుత్ యూనిట్లు, 500 మెగావాలకు చెందిన మరో మూడు విద్యుత్ యూనిట్ల ఏర్పాటుకు సరిపడు సుమారు పదివేల ఎకరాల భూమిని ఇక్కడి పరిసర గ్రామాల నుండి ఎన్ టి పి సి ఆధ్వర్యంలో సేకరించి విజయవంతంగా ప్రాజెక్టు ఏర్పాటుకు పని చేశారు. ఇక్కడ పదవి విరమణ అనంతరం రామగుండం అప్పటి ఏపి జెన్కోకు చెందిన ఏ థర్మల్ కేంద్రం మూసివేయడంతో అదే ప్రాంతంలో ప్రైవేట్ సంస్థకు చెందిన బిబిఎల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు రావడంతో ఆ సంస్థలో చేరి రామగుండం పరిసర ప్రాంతాల్లో కూడా అదనంగా మరో రెండు వేల ఎకరాల భూమి సేకరించార ని అన్నారు ఆయన స్వగ్రామం ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం లో రెండు రోజుల క్రితం మృతి చెందాడని అన్నారు, మొట్టమొదటగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నీటిపారుల శాఖ రంపచోడవరం లో ఇంజనీర్గా చేరారని అనంతరం రైల్వే , బొకారో స్టీల్ ప్లాంట్ లలో ఇంజనీర్గా పనిచేసిన అనంతరం ఎన్ టి పి సి ,బి పి ఎల్ లలో అనేక బాధ్యతలు చేపట్టి ఇంజనీరుగా గొప్ప పేరు సాధించుకున్న అధికారి అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఎస్ ముత్యాలు సురేందర్ శ్రీపతిరావు లాలయ్య రామనారాయణ రామకిషన్ దుర్గం నరసయ్య తో పాటు పలువురు మాట్లాడారు

# రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న అశ్వరావుపేట సిఐ కరుణాకర్ :

**అభినందించిన ఎస్పీ రోహిత్ రాజ్...**



భద్రాద్రి జిల్లా/ అశ్వరావుపేట / ఆగస్టు 7 / అక్షరం న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయం,హైదరాబాదు నందు రాష్ట్ర డిజిపి డా.జితేందర్ చేతుల మీదుగా అశ్వరావుపేట సిఐ కరుణాకర్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. చుంచుపల్లి సిఐగా పని చేసే సమయంలో చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద ఒక మహిళ హత్యగావింపబడిన కేసులో నేరస్థలం వద్ద లభించిన కేవలం ఒక దిష్టిబొమ్మ ఆధారంగా కేసును ఛేదించి నిందితులకు యావజ్జీవ కారగార శిక్ష పడే విధంగా కృషి చేసినందుకు గాను సిఐ కరుణాకర్ డిజిపి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. మర్డర్ కేసులో అన్ని కోణాలలో విచారణ చేపట్టి నిందితులకు శిక్ష పడేవిధంగా కృషిచేసి ఉన్నతాధికారుల నుండి ప్రశంసలు పొందిన సిఐ కరుణాకర్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## దట్టంగా పెరిగిన చెట్ల పొదలు, ప్రమాదలకు నిలయంగా మారిన రహదారులు...•

- రోడ్డును కమ్మేసిన ముళ్లచెట్లు పట్టించుకోని అధికారులు...
- దట్టమైన పొదలు తొలగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు...



మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు7/ అక్షరం న్యూస్...

మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం, చిన్నకిష్టపురం గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నకిష్టపురం నుండి సత్యనారాయణపురం రహదారి ఇరుపక్కల ఎపుగా దట్టంగా పెరిగిన చెట్ల పొదలు ప్రమాదలకు నిలయంగా మారాయి. ఎదురేదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం వందల సంఖ్యలో ప్రతిరోజూ ఉదయాన్నే ప్రభుత్వ మరియు ప్రయివేటు ఉద్యోగస్తులు, మహిళలు, విద్యార్థులు, రైతులు, ఈ రహదారి నుండే వెళ్తుండటం గమనార్హం. దట్టమైన మొక్కలు పెరిగిపోయి దానికి తోడు ప్రమాదకరంగా ఉన్న మూలమలుపులతో ప్రయాణం చాలా ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికే అనేక సార్లు ఈ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడమే కాకుండా జీవితాంతం అంగవైకల్యం ఏర్పడి కుటుంబానికి తీరని బాధలు మిగిల్చిన సందర్భాలు ఉన్నాయి. రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టాలు సంభవించే ముందు అధికారులు రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరుపక్కల విస్తరించిన ముళ్లచెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



జ్యోతి నగర్ ఆగస్టు 7 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ గోదావరిఖని చైతన్యపురి కాలని లోని అంగన్వాడికేంద్రం లో బుధవారం ఉదయం తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ( డి డబ్ల్యూ ఓ) జిల్లా సంక్షేమ అధికారి రఫూఖాన్, సి డి పి ఓ అలేఖ్య పటేల్, సూపర్ వైజర్ పద్మ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీదేవి, కాలనీలోని తల్లులు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సి డి పి ఓ అలేఖ్య పటేల్ మాట్లాడుతు తల్లిపాల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు అలాగే బిడ్డపుట్టిన గంటలోపే తల్లిపాలు తాగించాలి అని దానివలన వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుంది అని పేర్కొన్నారు, తల్లి తన బిడ్డకు ఆరు నెలలు తల్లిపాలు ఇవ్వాలి అని వేరే ఏ ఇతర పదార్థాలు ఇవ్వకూడదు అని సూచించారు, ఆరు నెలలు దాటిన తరువాత బిడ్డకు తల్లి పాలతో పాటుగా అదనపు ఆహారం ఇవ్వాలి అని రెండు సంవత్సరాల వరకు బిడ్డకి తల్లి పాలు కొనసాగించాలి అని తెలియజేసారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఎలాంటి ఆహారం తీసుకోవాలి అనే విషయాలను తెలియజేయడం జరిగింది. ఇందులో భాగంగా గర్భిణీ మహిళకి శ్రీమంతాలు, ఆరునెల నిండిన శిశువులకి అన్నప్రాసన, మూడు సంవత్సరాల పిల్లలకు అక్షర అభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంగన్ వాడి టీచర్లు ఏ.శైలజ, జి.రజిత, మమత, జె. సంధ్య, రమాదేవి, కే.స్వప్న, టి.సునీత, కె.సుజాత, బి.పద్మ, సహాయకురాలు అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

## అక్షరం పత్రికలో వచ్చిన వరుస కథనాలకి స్పందించి రోడ్డుపై మొరం పోత

**సెంట్రల్ లైటింగ్ పనులు తిరిగి వెంటనే ప్రారంభించాలని కోరుతున్న పట్టణ ప్రజలు**



చొప్పదండి /కరీంనగర్,అగస్ట్ 07 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లో నిర్మిస్తున్న సెంట్రల్ నిర్మాణం మధ్యలో ఆగి పోవటం వలన రోడ్డు పై పడిన వర్షపు నీళ్లు డ్రైనేజి లకు పోకుండా రోడ్డు పైననే నీళ్లు నిలుస్తున్నాయని గత కొన్ని రోజులుగా అక్షరం పత్రికలో వచ్చిన వార్త కథనముల మూలంగా, అలాగే ఈ వార్త కథనములతో పట్టణ ప్రజలు కూడా విమర్శలు చేయటం తో చివరికి బుధవారం రోజున నీళ్లు నిలిచే ప్రదేశం లో మునిసిపాలిటీ వారు ట్రాక్టర్ తో మొరము పోయించారు. కేవలం ఇలా మొరం పోయించడము కాకుండా ఆగిపోయిన సెంట్రల్ లైంటింగ్ పనులను వెంటనే తిరిగి ప్రారంభించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## శిశువుల గృహ సందర్శన లో తల్లులకు పలు సూచనలు



చొప్పదండి/ కరీంనగర్, ఆగస్టు 07 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని వెదురుగట్ట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం పరిధిలోని రెండు నెలల శిశువు గృహాన్ని సందర్శించారు.

ఈ గృహ సందర్శన లో శిశువులకు వచ్చే ఆరోగ్య సమస్య ల గూర్చి, తల్లి పాల యొక్క విశిష్టతగూర్చి, శిశువుల ఆరోగ్య సంరక్షణ గూర్చి, వర్షాకాలం లో వచ్చే సీజనల్ జ్వరాల గూర్చి - ఆ సీజనల్ జ్వరాలు శిశువులకు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త ల గూర్చి తల్లులకు హౌజ్ డాక్టర్ అశ్విత వివరించారు. ఈ గృహ సందర్శన లో ఏఎన్ఎమ్ లక్ష్మి, అంగన్వాడీ టీచర్ లు, ఆశా వర్కర్లు, వీవోఏ లు పాల్గొన్నారు.

## దళిత మహిళ సునీతపై దాడి కి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఆగస్టు 7 (అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మాల మహానాడుఆఫ్ ఇండియా రాజన్న జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ.షాద్ నగర్.దళిత మహిళ సునీత పై దాడి కి ప్రభుత్వమే పూర్తి గా బాధ్యత వహించాలి షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో దొంగతనం పేరుతో దళిత మహిళపై అమానుషంగా దాడి చేసిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డిని.సర్వీస్ నుండి తొలగించాలి.అదే విధంగా ఈ ఘటన కు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నైతిక భాధ్యత వహించాలి.కేవలం సస్పెండ్ చేసి.అటాచ్ చేస్తే భాధిత మహిళకు న్యాయం చేసినట్టు కాదు.భాధితురాలు ఎస్సీ కాబట్టి అతని పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి.మహిళా యొక్క ఆత్మగౌరవం కి భంగం కలిగించి అవమాన పరిచి చిత్రహింస లు పెట్టాడు కాబట్టి ఆయన పై అట్టెంప్ట్ మర్డర్ కేసు మరియు మహిళా రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాల ప్రకారం కేసు నమోదు చేయాలి బాధిత దళిత మహిళ కు ప్రభుత్వం వెంటనే 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాలి.ఓ పోలీస్ అధికారి భాధిత మహిళను హింసిస్తే మరో పోలీస్ అధికారి ఎంక్వరీ చేయడం వలన పరదర్శకత లోపిస్తుంది కాబట్టి నిస్పాక్షపాతంగా విచారణ జరుగలంటే హై కోర్ట్ సిట్టింగ్ న్యాయమూర్తి చే విచారణ జరుపలి ఈడిమాండ్లను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని తెలియజేశారు

## తల్లి పేరుతో చెట్టు పెడదాం - దేశ మనుగడకు పాటుపడుదాం

**బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ**



చొప్పదండి/ కరీంనగర్, ఆగస్టు 07 (అక్షరం న్యూస్ )

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా తల్లి పేరుతో చెట్టు అనే కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సందర్భంగా చొప్పదండి పట్టణంలో బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణవారి తల్లితో కలిసి చెట్లు నాటారు. దేశం సురక్షితంగా ఉండాలంటే, మానవాళికి చెట్ల అవసరమని, ప్రభుత్వాలు పెట్టిన చెట్లను కాపాడలేకపోవడం వలన, ప్రతి కార్యకర్త తల్లి పేరుతో చెట్టు పెట్టి వాటిని "తల్లిలా" కాపాడాలని ఆలోచనతో, ప్రధానమంత్రి ఈ మంచి విధానాన్ని కి నాంది పలకడం చాలా సంతోషమని, వారి ఆదేశాల మేరకు బుధళవారం రోజున చెట్టు నాటడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త తన తల్లితో ఒక చెట్టును నాటి దాన్ని సంరక్షిస్తూ దేశ మనుగడకు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారని సత్యనారాయణ అన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి : మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 07/ అక్షరం న్యూస్ : స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చొరవతో పని చేస్తున్నట్లు నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. బుధవారం నార్సింగి మునిసిపాలిటి పరధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం- పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా రోడ్డులో గుంతలు పూడ్చడం, రోడ్డు పక్కన నాలాల పూడిక తీశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, డీఈ నరసింహా రాజు, మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్, ఆర్ ఐ అఖిల్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో ఘనంగా శ్రీమంతం వేడుక...



ఖమ్మం/తల్లాడ ఆగస్టు 7 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలోని బీసీ కాలనీలో ఉన్న అంగన్వాడి సెంటర్-3 నందు బుధవారం గర్భవతికి ఘనంగా శ్రీమంతం వేడుకను నిర్వహించారు.వివరాల్లోకెళ్తే గ్రామంలో శీలం రాజేశ్వరి అనే గర్భవతికి అంగన్వాడి టీచర్ కట్టా నిర్మల ఆధ్వర్యంలో ఈ శ్రీమంత వేడుక కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహించారు.ఈ శ్రీమంతం కార్యక్రమం సందర్భంగా అంగన్వాడి టీచర్ నిర్మల మాట్లాడుతూ తల్లి సౌభాగ్యాన్ని,పుట్టబోయే బిడ్డ దీర్ఘాయుష్షును కోరుతూ గర్భిణీలకు మాత్రమే చేసే వేడుక శ్రీమంతం అని ఆమె అన్నారు.కడుపులోని బిడ్డ ఆరోగ్యకరంగా ఎదగడానికి, తల్లికి శారీరిక,మానసిక ఉల్లాసం ఎంతో అవసరమని ఆమె సూచించారు.గర్భవతికి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని గర్భవతులకు తెలియజేశారు.ప్రతి నెలలో గర్భవతి 4 ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.అంగన్వాడి కేంద్రాలలో పాలు గుడ్డుతో పాటు భోజనాన్ని సెంటర్ నందే తినాలని ఆమె గర్భవతులకు సూచించారు. గర్భవతులకు ఆకుకూరలు,కూరగాయలు, మునగ, తోటకూర, పాలకూర ఎక్కువగా తిన్నచో రక్తహీనతను నివారించవచ్చు అని అన్నారు.టీ.టీ ఇంజక్షన్ లు గర్భవతులు తప్పకుండా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ తో పాటు అన్నపురెడ్డి జయమ్మ,శీలం పకీరమ్మ,నెర్సుల రాజేశ్వరి, అయిలూరి శివ పార్వతి,లక్ష్మి,శీలం రాజ్యలక్ష్మి, దూల్ల లావణ్య,అయిలూరి లీలావతి,పద్మ,శీలం నాగమణి, అయిలూరి రజిని,కృష్ణవేణి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ ఉషారాణి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 07/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం- పచ్ఛదనం కార్యక్రమాన్ని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డులో విజయవంతం చేస్తానని వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. బుధవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వార్డు పరిధిలోని కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాలు, గుంతలు పూడ్చివేయుట కార్యక్రమాలను నిర్వహించారు. అంతేకాకుండా వార్డులోఅండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పైప్ లైన్, నల్ల కనెక్షన్ తదితర కారణాలతో రోడ్డు తవ్వడంతో ఏర్పడిన గుంతలు వర్షాకాలం రాకముందే కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు ఎక్కడ తవ్విన ఎక్కడ నీరు నిలిచిన వెంటనే కాంట్రాక్టర్ మల్లయ్య ద్వారా కాంక్రీట్ మిశ్రమాన్ని వేసి గతంలోనే అత్యవసరంగా పనులు పూర్తి చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. వార్డులోఎలాంటి కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాలు, గుంతలు లేవని, ఇంకా ఏవైనా పనులు పెండింగ్‌లో ఉన్నాయో లేదో వార్డులో కాంట్రాక్టర్ మల్లయ్యతో కలిసి పర్యటించినట్లు వివరించారు. ఎలాంటి గుంతలు, కాలువలు, లేనందున కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని వివరించారు. ప్రజల కోసం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ మంజుల, మీనాక్షి, సోనీ, జనార్ధన్ కాంట్రాక్టర్ మల్లయ్య స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని బీజేఎంసీలో విజయవంతం చేస్తాం

**- మేయర్ మద్దెల లతాప్రేమ్‌గౌడ్**




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 07/ అక్షరం న్యూస్ : స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో విజయవంతం చేయడం ఖాయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలోని 9, 17, 21 వ డివిజన్లలో రోడ్లపై ఉన్న గుంతలను వెట్‌మిక్స్ మెకాడంతో నింపించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం దూరదృష్టితో చేపడుతందన్నారు. అందుకే ప్రజలందరూ ఈ కార్యక్రమంలో స్వచ్ఛందం పాల్గొనాలన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శరత్ చంద్ర , డీఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, వార్డు ఆఫీసర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, స్వీపర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో చేనేత వృత్తి ఎంతో వైవిధ్యమైంది

**- రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం మాజీ కార్యదర్శి ఏర్వ సత్యనారాయణ**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 07/ అక్షరం న్యూస్ : దేశంలో చేనేత వృత్తి ఎంతో వైవిధ్యమైందని రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం మాజీ కార్యదర్శి ఏర్వ సత్యనారాయణ వ్యాఖ్యానించారు. సమాజంలో వ్యవసాయం మొదటి స్థానమైతే చేనేతలది రెండవ స్థానమని వివరించారు. జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ భావన ఋషి నగర్ శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో జాతీయ చేనేత దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం మాజీ కార్యదర్శి ఏర్వ సత్యనారాయణ భక్త మార్కండేయ, చిత్రపటానికి పూజలు నిర్వహించారు. మొదటి స్థానం వ్యవసాయం అయితే రెండో స్థానం మా చేనేతలదే అని వివరించారు. అనంతరం చేనేత జెండా, జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఏర్వ సత్యనారాయణ మాట్లాడుతూ.. భారతదేశంలో చేనేత వృత్తి చాలా వైవిధ్యమైందని, అలాంటి వారసత్వ సంపదను కాపాడుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వివరించారు. ప్రతీ ఒక్కరూ కనీసం ఒక్కటైనా చేనేత డ్రస్ కొనుగోలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దొంత రాజు, కొంపల్లి జగదీష్, సామల యాదయ్య, కొంకట్టి ఆంజనేయులు, చిరంజీవి, వెంకటేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాల గురించి ఐకేపీ ఆఫీస్ లో అవగాహన



చొప్పదండి /కరీంనగర్,ఆగస్టు 07 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని ఐకేపీ కార్యాలయం లో తల్లి పాల గూర్చి అవగాహనా కార్యక్రమం ని నిర్వహించారు.తల్లి పాల యొక్క విశిష్టత, తల్లి పాలు శిశువులకి ఎంతో ఆరోగ్య కరమైనవని, తల్లి పాలలో శిశు వులకి కావాల్సిన ఎన్నో రకాల పోషకాలు వున్నాయని, తల్లి పాలలో శిశువు లకి రోగ నిరోధక శక్తి ఉంటుందని, అందుకే తల్లులు ప్రతి ఒక్కరూ మీమీ శిశువులకి తల్లి పాలను పిల్లలకు ఇవ్వాలని, తల్లి పాల గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఐసీడీఎస్ సూపర్ వైజర్ శశి కిరణ్మయి, ఐసీపీసీ కవిత, అంగన్వాడీ టీచర్ లు ఐకేపీ సిబ్బంది, తల్లులు వున్నారు.

## భవిష్యత్ తరాలకు పరిశుభ్రతపై అవగాహన తప్పనిసరి - బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 07/ అక్షరం న్యూస్ : భవిష్యత్ తరాలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. బుధవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఎస్ఎంపీ ఇంటర్నేషనల్ స్కూల్లో శానిటేషన్, సీజనల్ వ్యాదులు, ప్లాస్టిక్ ఉపయోగం వలన నష్టాలు, హరితహారం, వీధి కుక్కలపై చర్యలు అనే అంశాలపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి, రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థులకు స్వచ్ఛదనం - పచ్చదనం లోగోలతో ఉన్న మొమెంటోలను కమీషనర్ బహూకరించారు. వ్యాస రచన విభాగం తెలుగు మీడియంలో మొదటి, రెండవ బహుమతి జీ.కృష్ణ యాదవ్, కే. ధనుష్, ఇంగ్లీష్ మీడియంలో మొదటి, రెండవ బహుమతి ఎం. సృజన రెడ్డి, రింశీ, హిందీ మీడియంలో మొదటి, రెండవ బహుమతి సంజన సింగ్, సరోజ్ కుమావత్, వక్తృత్వ విభాగంలో హిందీ మీడియంలో మొదటి, రెండవ బహుమతి రిదా మేరజ్, అబ్దుల్ హకీం, ఇంగ్లీష్ మీడియంలో మొదటి, రెండవ బహుమతి సోఫియా రాచల్, శ్రీ హని లు గెలుపొందారు. వారికి కమిషనర్ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, పి.చంద్రకళ కరస్పాండెంట్, శ్వేతా రెడ్డి అడ్మిన్ డైరెక్టర్, భవ్యా రెడ్డి, దివ్యా రెడ్డి సీఈఓ, జేసు దాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, బిల్ కలెక్టర్ నరేందర్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థి స్థాయి నుంచే పరిసరాలపై అవగాహన కలిగి ఉండాలి - ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 07/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ లోని నర్సాబాయికుంట వద్ద ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్కూల్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాల స్థాయి నుంచే పరిసరాలపై విద్యార్థులు అవగాహనను కలిగి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రమేష్, సూర్యనారాయణ, యాదగిరి, శ్యామ్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిబిఐటి లో ఈ విద్య సంవత్సరం నుం చి కొత్త ప్రోగ్రామ్

బిఈ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ వివిఎస్ఐ డిజైన్, టెక్నాలజీ



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 07/ అక్షరం న్యూస్ : సిబిఐటిలో ఈ విద్య సంవత్సరం నుంచి కొత్త ప్రోగ్రామ్ బిఈ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ ( వివిఎస్ఐ డిజైన్ మరియు టెక్నాలజీ)ని ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సివి నరసింహులు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రోగ్రాంను ఈ విద్య సంవత్సరం నుంచి అందించడానికి తెలంగాణ ప్రభుత్వం, ఏఐసిటిఈ నుంచి అనుమతి పొందిందన్నారు. ఆసక్తి గలవారు టిజిఈఎపిసెట్ యొక్క మూడవ పదబంధ కౌన్సెలింగ్‌లో ఈ ప్రోగ్రామ్‌ను ఎంచుకోవచ్చన్నారు. వివిఎస్ఐ డిజైన్, టెక్నాలజీకి భారతదేశంలో డిమాండ్ చాలా ఎక్కువగా ఉందని ప్రిన్సిపాల్ వివరించారు. గత మార్చి 13 న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మూడు సెమీకండక్టర్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారన్నారు. ఇది 2026 నాటికి చిప్ ఉత్పత్తిని ప్రారంభించనుందన్నారు. మూడు సౌకర్యాలలో రెండు గుజరాత్‌లో ఉన్నాయి, ఒకటి అస్సాంలో ఉందన్నారు. మూడు ప్రాజెక్టులు ధోలేరా ప్రత్యేక పెట్టుబడి ప్రాజెక్ట్ వద్ద సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ సౌకర్యం వెల్లడించారు.

## గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యక్రమం



-చొప్పదండి పట్టణంలోని 14 వార్డుల పరిధిలోని
-అంగన్వాడీ కేంద్రాల పరిదిలోని గర్భిణీ లకి
-శ్రీమంత కార్యక్రమం నిర్వహించిన
-శ్రీ అమ్మ భగవాన్ భక్త బృందం

చొప్పదండి /కరీంనగర్ ఆగస్టు 07 (అక్షరం న్యూస్ )

తల్లి పాల వారోత్సవాలను పురస్కరించుకొని చొప్పదండి మున్సిపాలిటీ పరిదిలో వున్న 14 అంగన్వాడీ కేంద్రాల పరిధిలో వున్న గర్భిణీ స్త్రీలకు బుదవారం రోజున శ్రీ అమ్మ భగవాన్ భక్త బృందము వరు శ్రీమంతాలు చేసినారు. తల్లి పాల వారోత్సవాలలో భాగంగా తల్లులకు ముర్రు పాల ప్రాధాన్యత , సాదరణ ప్రసవాల గురించి అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమానికి శ్రీ అమ్మ భగవాన్ భక్త బృందం వారు , ఐసీడీఎస్ సూపర్ వైజర్ శశి కిరణ్మయి , ఐసీపీసీ కవిత ,14 వ వార్డు కౌన్సిలర్ నలమాచు శ్రీలక్ష్మి , అంగన్వాడీ టీచర్ లు , గర్భిణీ స్రీలు , తల్లులు పాల్గొన్నారు .

## మృతి చెందిన కన్న తల్లి మీద అమోహమైన ప్రేమతో జాతీయస్థాయి కథల పోటీలు నిర్వహించిన తనయుడు అడిషనల్ కలెక్టర్ చేత విజేతల ప్రకటన



ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 07(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామానికి చెందిన కొత్త రెడ్డి వినోద వీరారెడ్డి ల ప్రథమ పుత్రుడైన కొత్తిరెడ్డి మల్లారెడ్డి కరీంనగర్ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో తెలుగు విభాగం తెలుగు ప్రొఫెసర్గా నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా కన్నతల్లి పై ఉన్న ప్రేమతో తల్లి వినోద పేరుమీద శ్రీరాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ %డ% సైన్స్ కళాశాల కరీంనగర్ తెలుగు విభాగం మరియు మా సోషల్ వెల్ఫేర్ అసోసియేన్ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి కథల పోటీ ఫలితాలను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ కలెక్టరేట్ కార్యాలయంలో విడుదల చేసారు. ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ సమాజంలో యువతను పెడదారి పట్టిస్తున్న మాదక ద్రవ్యాల నిర్మూలన పై కొమిరె గ్రామానికి చెందిన శ్రీమతి కొత్తిరెడ్డి వినోద స్మారకంగా జాతీయ స్థాయి కథల పోటీ నిర్వహించడం అభినందనీయం అన్నారు. పోటీల నిర్వాహకులు అసోసియేట్ ప్రొఫెసర్ డా. కొత్తిరెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ బొంబాయి, మద్రాసు, ఆంధ్ర ప్రాంతాల నుండి మొత్తం 45 కథలు వచ్చాయని వాటిని పారదర్శకంగా మూల్యాంకనం చేసి ఫలితాలు వెళ్ళడించినట్లు తెల్పారు. త్వరలో ఈ కథలను పుస్తక రూపంలో ముద్రిస్తామన్నారు. పోటీ విజేతలు గుడిపాటి వెంకట హేమలత ప్రథమస్థానం, 5000 రూపాయలు కృష్ణమాచార్యులు ద్వితీయ స్థానం 3000, గాజోజు నాగభూషణం తృతీయస్థానం2000. మరో ముగ్గురిని కన్సోలేషన్ బహుమతలకు1000 ఎంపిక చేసారు.

## మిషన్ భగీరథలో ఏఈఈ ఉద్యోగం సాధించిన పాలడుగు యువకుడు..

**నిరుపేద కుటుంబం నుంచి ఉద్యోగం సాధించిన మోదుగు ఉపేంద్ర..**

**అభినందించిన గ్రామస్తులు..**



ఖమ్మం/ వైరా ఆగస్టు 7 (అక్షరంన్యూస్)

వైరా మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన మోదుగు ఉపేంద్ర మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం సాధించాడు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో మిషన్ భగీరథ సెక్షన్ నుండి (ఏఈఈ) అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా ఉద్యోగం పొందాడు. నిరుపేద కుటుంబంలో జన్మించిన ఉపేంద్ర చిన్ననాటి నుండే చదువుపై ఎంతో శ్రద్ధ వహించేవాడు. తల్లిదండ్రులు నిరుపేద కుటుంబంతోపాటు కూలి పని చేసుకున్నప్పటికీ ఆయన కష్టపడి సాధించాడు. ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు పాలడుగు ప్రభుత్వ పాఠశాల, ఇంటర్మీడియట్, బీటెక్ బాసరలోని ట్రిబుల్ ఐటీలో సీట్ సాధించి చదువులో మంచి ప్రతిభ కనబరిచేవాడు. అనంతరం ఒక ఏడాది తరువాత తెలంగాణ ప్రభుత్వం టీఎస్పీఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో హైదరాబాదులో శిక్షణ పొంది తొలి ప్రయత్నంలోనే ఈ ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా ఆ యువకుడు మాట్లాడుతూ తన తల్లిదండ్రులు శ్రీను, కోటమ్మ పాటు బాబాయి మోదుగు కృష్ణ (హెూంగార్డు), కుటుంబ సభ్యుల ప్రోత్సాహం

వల్లనే ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామానికి చెందిన యువకుడు ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## సత్తుపల్లి ఎమ్మెల్యే ప్రారంభించినా తల్లాడలో అందుబాటులోకి రాని మరుగుదొడ్లు..

- ఇంకా నిర్లక్ష్యం వీడని తల్లాడ మండల అధికారులు..
- వర్షాలు కురిసి వ్యాధులు వస్తున్నప్పటికీ ప్రారంభించని వైనం..






ఖమ్మం/తల్లాడ ఆగస్టు 7 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తల్లాడలో మరుగుదొడ్లను ప్రారంభించారు. అయినా కానీ నేటి వరకు ప్రజా మరుగుదొడ్లను అందుబాటులోకి తీసుకురావడంలో తల్లాడ అధికారులు విఫలం చెందుతున్నారు.ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి తల్లాడలోని మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారిలో ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు. మండల కేంద్రానికి ప్రజలు నిత్యం వేలాదిగా వస్తు పోతుంటారు. అదేవిధంగా ప్రధాన కార్యాలయాలు మండల పరిషత్, తహసిల్దార్, పోలీస్ స్టేషన్, బ్యాంకులు, వ్యవసాయ శాఖ, మీసేవా, ప్రధాన కార్యాలయాలన్నీ ఆ ప్రాంతంలోనే ఉన్నాయి. దీంతో నిత్యం ప్రజలు భారీగా వస్తూ పోతుంటారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా మండల కేంద్రంలోని మొదటిసారిగా ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు. కానీ వాటిని ప్రారంభించకపోవడంతో మహిళలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా నిర్మించిన భవనాలు శిధిలవస్థకు చేరుతున్నాయి. ఇప్పటికే భవనాలు పగుళ్లు రావడంతో వీటిపై ప్రజలు నాణ్యత పై పలు రకాలుగా ప్రచారాలు చేస్తున్నారు. వీటిని ప్రారంభించడానికి అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారోనని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కల్పించుకొని ప్రజా మరుగుదొడ్లను అందుబాటులోకి తేవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భా గంగామొక్కల పంపిణీ



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ఆగస్టు7/ అక్షరం న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చే పట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం లో భాగంగాఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో ని 6వ వార్డులో మున్సిపల్ కో ఆప్షన్ మెం బర్ బాలమణి పోచయ్య వార్డ్ఆఫీసర్ శ్రీ కాంత్ ల చేతుల మీదుగా మొక్కల పంపి ణీ కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్ర మంలో భాగంగా మెప్మా సిబ్బంది వార్డ్ లో ని ఇంటింటికి తిరుగుతూ జామ నేరేడు పూల పండ్ల మొక్కలను పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క రూ తప్పనిసరిగా తమ ఇంటి ఆవరణలో ఆరు మొక్కలను నాటాలని నాటడమే కా కుండా ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని సంర క్షించుకోవాలని సూచించారు విజయ రావు మెప్మా రిసోర్స్ ప ర్సన్ కిరణ్ ఠాకూర్ సంఘానీ పోచయ్య తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు

## మంత్రి తుమ్మల ను మర్యాద పూర్వకంగా కలిసిన గోదావరి రివర్ మేనేజ్ మెంట్ బోర్డ్ చైర్మన్ ఎం.కే సిన్హా..

ఖమ్మం/తల్లాడ ఆగస్టు 7 (అక్షరంన్యూస్)



హైదరాబాద్ లో మంత్రి తుమ్మల నివాసంలో జీ.ఆర్.ఏం. బీ చైర్మన్ సిన్హా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో బుధవారం భేటీ అయ్యారు.ఈ సందర్భంగా సాగునీటి ప్రాజెక్టులు పై నీటి కేటాయింపులు పై మంత్రి తుమ్మల చర్చించారు. భద్రాద్రి జిల్లాలో భారీ వర్షాలకు తెగిన పెద్దవాగు ప్రాజెక్ట్ రీ డిజైన్ పై చర్చించారు. మూడు గేట్లు నుంచి ఆరు గేట్ల కు పెంచి 80 వేల క్యూసెక్కుల నీరు డిచ్చార్జ్ అయ్యేలా పెద్దవాగు ప్రాజెక్ట్ పునర్నిర్మాణం చేయాలని మంత్రి తుమ్మల కోరారు. పెద్దవాగు ఉమ్మడి ప్రాజెక్ట్ గా ఉండటం తో ఏపి తెలంగాణ ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం తో ప్రాజెక్ట్ పునర్నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. పెద్దవాగు పరిధిలో 16 వేల ఎకరాలు ఆయకట్టు ఉండగా ఎవ్వరీ పరిధిలో వారు కాలువల మరమ్మత్తులు వారే చేసే.విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.గోదావరి జలాల్లో తెలంగాణ నీటి వాటా హక్కులు కాపాడాలని రాష్ట్ర వాటాకు ఇబ్బందులు లేకుండా కేటాయింపులు అమలు చేయాలని ,ఇరు రాష్ట్రాలకు ఎలాంటి నీటి సమస్యలు లేకుండా చూడాలని , పెండింగ్ ప్రాజెక్ట్ ల పై గోదావరి రివర్ మేనేజ్ మెంట్ బోర్డ్ చైర్మన్ ఎం.కే సిన్హా తో సుదీర్ఘంగా చర్చించారు. ఏటా భారీగా గోదావరి జలాల వృధా అవుతున్నాయని.. అలా కాకుండా తెలంగాణ వినియోగించుకునేలా ఎలాంటి కార్యాచరణ చేపట్టవచ్చనే అంశాలపై చర్చించారు.

## ఖమ్మం, వరంగల్ రైల్వే అలైన్ మెంట్ మార్చండి..

దక్షిణమధ్య రైల్వే జి.ఎం.తో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులిటీ శ్రీనివాస్ రెడ్డి భేటీ..

ఖమ్మం/తల్లాడ ఆగస్టు 7 (అక్షరంన్యూస్)

హైదరాబాద్: ఖమ్మం జిల్లా మరియు వరంగల్ జిల్లా మీదుగా దక్షిణ మద్య రైల్వే కొత్తగా ఏర్పాటు చేయనున్న రైలు మార్గాల్లోని అలైన్ మెంట్ లో మార్పులు చేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దక్షిణ మద్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం రైల్ నిలయం లో జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తో మంత్రి సమావేశం అయ్యారు. డోర్నకల్ నుంచి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయక్ గూడెం మీదుగా సూర్యపేట జిల్లా మోతే నుండి గద్వాల్ వరకు ప్రతిపాదించిన నూతన రైల్వే మార్గం ఖమ్మం జిల్లాలోని తన నియోజకవర్గం పాలేరు లోని నాలుగు మండల మీదుగా ఈ రైల్వే మార్గం వెళ్తుందని దీనివల్ల సాగు భూమలను రైతులు కోల్పోవలసి వస్తుందని, దీనికి ప్రత్యామ్నాయంగా అలైన్ మెంట్ లో మార్పుచేసి మరో మార్గములో రైల్వేలైన్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిదంగా, కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటి (కుడా) మాస్టర్ ప్లాన్ ను పరిగణలోకి తీసుకొని వరంగల్ నగర బైపాస్ రైల్వే లైన్ ను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ నగర అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని 2050 కి అనుగుణంగా మాస్టర్ ప్లాన్ ను సిద్ధం చేస్తున్నదని, ఈ నేపధ్యంలో రైల్వే శాఖ నష్కల్ నుండి హసన్ పర్తి, నష్కల్ నుండి చింతలపల్లి వరకు కొత్తగా నిర్మించతలపెట్టిన రైల్వే మార్గాన్ని వరంగల్ మాస్టర్ ప్లాన్ కు అనుసందానం చేయాలని కోరారు. ప్రస్తుతం సిద్ధం చేసిన రైల్వే మార్గం వల్ల వరంగల్ మాస్టర్ ప్లాన్ దెబ్బతింటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని అలైన్ మెంట్ మార్చాలని జి.ఎం. కి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశములో ఆర్.%డ%బి. శాఖ, ప్రత్యేక కార్యదర్శి, హరి చందన తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



హైదరాబాద్,ఆగస్ట్7అక్షరం న్యూస్...

రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామాన్ని లోకల్ బాడీ కలెక్టర్ గౌతంరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీని పిచ్చి మొక్కలను తొలగింపు జడ్పిహెచ్ఎస్ భూపతిపూర్ హైస్కూల్లో మధ్యాహ్న భోజనం సమయంలో పిల్లలతో ముచ్చటించి అదేవిధంగా స్కూల్ పరిసర ప్రాంతాలను మరియు స్కూల్లో ఏర్పాటుచేసిన నర్సరీని తనిఖీ చేశారు ప్రైమరీ స్కూల్. హెల్త్ సబ్ సెంటర్. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించారు సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెల్త్ సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు గ్రామపంచాయలు నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి చిరంజీవి. ఎంపీఓ సుష్మ. పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ. గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## ఆర్కే జ్యూస్ పాయింట్ ప్రారంభించిన డి సందీప్ రాజు



హైదరాబాద్,ఆగస్ట్7అక్షరం న్యూస్.బాగ్లింగంపల్లి,సుందరయ్య విజ్ఞాన కేంద్రం పక్కన జ్యూస్ పాయింట్ ప్రారంభోత్సవానికి ప్రారంభోత్సవం డి సందీప్ రాజు సిపిసిసి స్టేట్ సెక్రెటరీ ప్రారంభించారు ఈ ప్రారంభోత్సవానికి అతిథులుగా దుగ్యాల వేణు అఖిలభారత అసంఘటిత ఉద్యోగ సంఘం నాయకులు కేకేఎస్ కె మధుచంద్ర కేకేఎస్ సంస్థ ప్రధాన కార్యదర్శి లు పాల్గొన్నారు ప్రోప్రైటర్ నాసు రామకృష్ణ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి ఆర్కే జ్యూస్ పాయింట్ ను నడుపుతున్నాను అని తెలిపారు. ప్రజలకు ఆరోగ్యకరమైన అన్ని రకాల జ్యూస్ ను ఆర్కే జ్యూస్ పాయింట్ లో అందుబాటులోకి తెచ్చినమని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో ఎన్ నిరంజన్ జి నరేష్ ఎండి ముస్తఫా ధనమ్మ తదితరులు పాల్గొన్నారు

## పరామర్శ శ్రద్ధాంజలి ఘటించిన బీజేపీ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి పురువరరెడ్డి





హైదరాబాద్,ఆగస్ట్7అక్షరం న్యూస్.

బిజెపి రాష్ట్ర ఎస్.సి.మోర్చా కార్యదర్శి, బన్సీలాల్ పేట్ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి గా పోటి చేసిన గంధమల్ల స్పందన అత్త బన్సీలాల్ పేట డివిజన్ ఎస్.సి.మోర్చా ఉపాధ్యక్షుడు గంధమల్ల రమేష్ తల్లి గంధమల్ల లక్ష్మి (70) గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుచు మంగళవారం సాయంత్రం కన్నుమూశారు. విషయమును తెలుసుకున్న మాజీ మంత్రి ఎన్డిఎంఎ, మాజీ ఉపాధ్యక్షుడు బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మర్రి శశిధర్ రెడ్డి బుధవారం బన్సీలాల్ పేట్ డివిజన్ లోని న్యూ బోయిగూడ లో వున్న వారి ఇంటికి చేరుకొని గందమాల లక్ష్మీ పార్థివ దేహము పై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. మర్రి శశిధర్ రెడ్డి వెంట వై. సురేష్ కుమార్, కృష్ణ , అంబాలా ఈశ్వర్ బాబు, గుంటి సత్యనారాయణ, బి.వికాస్, కె. నరేష్, పిట్ల శ్రీనివాస్, బొజ్జ నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వృత్తి రక్షణకు సమాజంలో పద్మశాలిలు ఐక్యంగా ఉండాలి

- **చేనేత కార్మికుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం**



హైదరాబాద్,ఆగస్ట్7అక్షరం న్యూస్.

హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ములుకనూర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం లో పాల్గొనన్న మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులు వృత్తిదారుల తో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూచేనేత కార్మికులందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని చేనేత వస్త్రాలు ధరించి చేనేత వర్గాలకు సమాజం లో ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించి ఆదరించాలి..మొదటి దశ తెలంగాణ ఉద్యమంలోనే మంత్రి పదవిని త్యాగం చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నీ మనం ఆదర్శంగా తీసుకోవాలి..

చేనేత వృత్తి రక్షణకు సమాజంలో పద్మశాలిలు ఐక్యంగా ఉండి..ప్రభుత్వం నుండి మనకు రావాల్సిన హక్కులను సాధించుకోవాలి.. అని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పద్మశాలీ సంగం నాయకులు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## పోతారం జిల్లెల గడ్డ గ్రామంలో స్వేచ్ఛాదనం పచ్చదనం

**పర్యావరణాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి**





హైదరాబాద్,ఆగస్ట్7అక్షరం న్యూస్.

హుస్నాబాద్ నియోజకవర్గంలో ఈరోజు స్వచ్ఛదనం పచ్చదనం అనే కార్యక్రమము పోతారం జిల్లెల గడ్డ గ్రామాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి చోటా మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరన్న నాయక్. బొంగుని శ్రీనివాస్. పోలు సంపత్. పోతుగంటి బాలయ్య. బి కే నాయక్. రణధీర్ .తిరుపతి నాయక్. బొమ్మగాని రాజు. గ్రామంలో ఉన్న అధికారులు స్పెషల్ ఆఫీసర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



హైదరాబాద్,ఆగస్ట్7అక్షరం న్యూస్.

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని దమ్మయపేట గ్రామంలో మల్యాల ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధారాణి మాట్లాడుతూ... కార్యక్రమానికి విచ్చేసిన తల్లులకి ముర్రుపాల ప్రాముఖ్యతను వివరిస్తూ, ముర్రుపాలల్లో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, తల్లి పాలు ఇచ్చేటప్పుడు శుభ్రత పాటించాలని,పిల్లలకి ఆరు నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తల్లులకి సూచించడం జరిగింది.అనంతరం అక్షరాభ్యాసం అన్నప్రాసన, శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయురాలు రుబిన, అంగన్వాడీ టీచర్స్ మల్లీశ్వరి, రజిత, అంగన్వాడి హెల్పర్ తిరుమల,ఆశా కార్యకర్త అంజలి,తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

- **పసిపిల్లల ఆరోగ్యానికి తల్లిపాలు ప్రాముఖ్యమైన ఔషధం**
- **సూపర్వైజర్ సుధారాణి**



హైదరాబాద్,ఆగస్ట్ 7అక్షరం న్యూస్.

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలకొండ గ్రామంలో ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమమునకు హాజరైన సూపర్వైజర్ సుధారాణి మాట్లాడుతూ... పిల్లల ఆరోగ్యానికి తల్లిపాలు ప్రాముఖ్యమని, గర్భవతులు, తల్లులు అంగన్వాడి ఆహారంతో పాటుగా ఆకుకూరలు ప్రోటీన్లతో నిండిన వివిధ ఆహార పదార్థాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం అన్నప్రాసన కార్యక్రమం,శ్రీమంత కార్యక్ర మాలను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలోఅంగన్వాడీ టీచర్లు అరుంధతి, కల్పన,వసంత,శ్యామల, గర్భవతులు, బాలింతలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## పరిశుభ్రత పైన శ్రద్ధ వహించాలి

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**




హైదరాబాద్,ఆగస్ట్7అక్షరం న్యూస్.

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని పంపు హౌస్ వద్ద గల నర్సరీలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు అవ్వాలని,ప్రతి ఇంటి ఆవరణలో పరిశుభ్రత పాటించాలని అలాగే ప్రతి ఇంటి ఆవరణలో 5 మొక్కలను నాటలని, ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో పరిశుభ్రత పైన శ్రద్ధ వహించాలని, సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



T. Jeevan Reddy
M.L.C. Graduate Constituency

H.No: 7-6-258, Ashok Nagar,
JAGTIAL-505 327,
Dist: Jagtial (T.S.)
Cell: 94400 71330

Date: 07.08.2024

To
The Regional Manager
T.S.R.T.C. KARIMNAGAR

SUBJECT: For operating Ring Bus from JGTL TO JGTL (via) ITIKYALA V/o.Raikal R.M., during School & College Timings.

Sir,

For whole of Raikal R.M., there is only one Government Junior College situated at Itikyala(v) and also Model School, situated at Itikyala(v), In the circumstances, as there is no Bus Facility during School & College timings, for going to Itikyala the students are facing lot of in-convenience.

In the circumstances if a R.T.C. Bus starting from JAGTIAL at 8 A.M.,(via) Porandla V/o. Jagtial R.M. Nagunuru-Lachakapeta of Sarangapoor R.M. and passing through Raj Nagar, Alooru, Thatlawai, Dyavanpalli, Vasthapoor, Vodde Lingapoor, Bhoopathipur village, Ramajipeta village to Itikyala Village and from there Raikal ... JAGTIAL from Allipoor, so that it will give

హైదరాబాద్,ఆగస్ట్7అక్షరం న్యూస్.

రాయికల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పనులను ప్రారంభింపజేశారు.రాయికల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు అలాగే మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి మంగళవారం తీసుకెళ్లగా, వెంటనే స్పందించి కళాశాల, పాఠశాల విద్యార్థులకు సమయానుకూలంగా జగిత్యాల నుండి పోరండ్ల నాగనూరుల చెక్కపేట మీదుగా రాజనగర్, ఆలూరు,వీరాపూర్, ధర్మాజీపేట్,తాట్లవాయి, కట్కా పూర్,ధావన్ పల్లి,వస్తాపూర్, వ డ్డే లింగాపూర్ భూపతిపూర్, రామాజీపేట,రాయికల్ మీదుగా కళాశాల



ఇటిక్యాల వరకు బస్సు సౌకర్యం కల్పించాలని,అలాగే సాయంత్రం వేళ కూడా విద్యార్థులకు అనువుగా బస్సులు నడిపించేలా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ రీజినల్ మేనేజర్ కి లేఖ రాశారు. అలాగే కళాశాలలో కొన్ని నెలల నుండి మూతపడి ఉన్న మంచినీటి శుద్ధ జల కేంద్రాన్ని సాంకేతిక నిపుణులతో పరిశీలింప చేసి, మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయించేలా చూడాలని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యడి మహిపాల్ రెడ్డికి పర్యవేక్షణ బాధ్యతలు ఎమ్మెల్సీ అప్పగించారు.కాగా సమస్యల పట్ల వెంటనే స్పందించి పనులు ప్రారంభింపజేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీకి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ జిందం రాజేష్ పూర్వ విద్యార్థి వాసరి రవి, ఉపన్యాసకులు చౌడారం శ్రీనివాస్,రాజమౌళి,మనోహర్ రెడ్డి,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థినిలు, విద్యార్థులు,కృతజ్ఞతలు తెలియజేశారు.

# గీతమ్ లో అత్యాధునిక సైబర్ ఫోరెన్సిక్స్ ల్యాబ్ ప్రారంభం...





**• లాంఛనంగా ఆరంభించిన తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయెల్**

హైదరాబాద్,ఆగస్ట్7అక్షరం న్యూస్...

హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో అత్యాధునిక సిట్టర్ ఫోరెన్సిక్స్ ల్యాబ్ ను బుధవారం సీఐడీ అదనపు డీజీపీ,తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయెల్, ఐపీఎస్ లాంఛనంగా ప్రారంభించారు.సెక్టర్ సెక్యూరిటీ రంగంలో పలురకాల పరిశోధనలు చేపట్టడంతో పాటు కన్సల్టెన్సీ సేవలను అందించడం కోసం దీనిని నెలకొల్పారు.కొత్తగా స్థాపించిన సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్ అత్యాధునిక సాంకేతికతను సంతరించుకుంది.ఇందులో 60 డెల్ ఆప్టిప్లెక్స్ ఎస్ఎఫ్ఎఫ్ 7010 కంప్యూటర్లు,13వ తరానికి చెందిన ఇంటెల్ కోర్ ఐ7 ప్రాసెసర్లు,ఒక్కోటి 2.10 గిగాహెడ్జ్,32 జీబీ17, ఎస్ఎస్ ప్రాసెసింగ్ సామర్థ్యం కలిగి ఉన్నాయి. ఈ ల్యాబ్ లో జీఫోర్ ఆర్టీఎక్స్ 3050 గ్రాఫిక్స్ కార్డులు, 22 అంగుళాల డెల్ ఎల్ ఈడీ మానిటర్లు, టీఎక్స్, ఫోరెన్సిక్ డూప్లికేటర్ తో పాటు 128 జీబీ రామ్ తో కూడిన రెండు సమగ్ర డిజిటల్ ఫోరెన్సిక్ వర్క్ స్టేషన్లను కూడా ఏర్పాటు చేశారు. ఈ సదుపాయాన్ని మూడేళ్ల పాటు 30 మంది వినియోగించుకునే లైసెన్స్ తో పాటు వివిధ సహాయ పరికరాలు,డేటాను భద్రపరిచే డ్రైవ్ లు కూడా ఉన్నాయి.ఈ సందర్భంగా శిఖా గోయెల్ మాట్లాడుతూ, ఇంతటి అత్యాధునిక సదుపాయాన్ని గీతమ్ లో ఏర్పాటు చేయడంపై హర్షం వెలిబుచ్చారు.ఈ ల్యాబ్ సెబర్ ఫోరెన్సిక్స్ అభివృద్ధికి గణనీయంగా దోహదపడగలదని విశ్వాసం వెలిబుచ్చారు. నేటి డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ,సంచలనాత్మక పరిశోధన ప్రాజెక్టులు, కన్సల్టెన్సీ సేవల కోసం ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఆ తరువాత శిఖా గోయెల్ బీ.టెక్ తొలి ఏడాది విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి, వేగంగా మారుతున్న సాంకేతికతలను స్వీకరించడానికి వారిని ప్రేరేపించారు. స్థితిస్థాపకత (రిసిలియెన్స్), కృషి, నైతిక ఆశయం లక్షణాలు: వివరిస్తూ, 'మీరు మన సమాజంలో మార్పును సృష్టించేవారు, ఆవిష్కర్తలు, భవిష్యత్తు నాయకులు, మీరు జీవితంలోని సవాళ్లను అధిగమించేటప్పుడు, పట్టుదల, బలమైన పని నీతి అవసరమని గుర్తుంచుకోండి, అనే మిమ్మల్ని విజయ తీరాలకు చేరుస్తాయి' అని ఆమె ఉద్ఘాటించారు.సైబర్ సెక్యూరిటీ పరిజ్ఞాన సముపార్జనతో పాటు పరిశోధనల్లో గీతం సామర్థ్యాలను మెరుగుపరచడానికి ఈ ల్యాబ్ ను ఉద్దేశించినట్లు గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు వెల్లడించారు.ఈ ప్రారంభోత్సవంలో స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.రామశాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్యతో పాటు పలు విభాగాధిపతులు, ఉన్నతాధికారులు, అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం



హైదరాబాద్,ఆగస్ట్7అక్షరం న్యూస్...

సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన ఓ పేదింటి ఆడబిడ్డ పెళ్లికి మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకరన్న చేయూతనందించారు. చిలువేరు సంజీవ - నర్సమ్మ దంపతుల కుమార్తె వివాహానికి 10,000/- రూపాయల మొత్తాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వారి కుటుంబనికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, నాయకులు పాశం కృష్ణ, వడ్డెపల్లి రాములు సాగర్, రాసాల వెంకటేష్, బాకారం నాగరాజు, శికిలమెట్ల ప్రభాకార్, చిలువేరు వెంకులు, చిలువేరు వెంకటేష్, చిలువేరు జంగయ్య, గుండమల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపురంలో తల్లిపాలు వారోత్సవాలు



హైదరాబాద్,ఆగస్ట్7అక్షరం న్యూస్...

చింతకాని మండలం రామకృష్ణాపురం గ్రామంలో తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా గ్రామంలోని %గ్గూనూ% రామకృష్ణ పురం పాఠశాలలో నిర్వహించినటువంటి కార్యక్రమంలో ఏ సి డి పి ఓ ,గ్రామ స్పెషల్ ఆఫీసర్ శివమ్మ గారు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి గారు అలాగే హై స్కూల్ హెచ్ఎం మాధవిదేవి పాఠశాల సిబ్బంది, గ్రామపంచాయతీ సెక్రటరీ మురళి కార్యక్రమంలో పాల్గొన్న రు. సత్యవతి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత ఉపయోగాలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామంలోని గర్భిణీలు బాలింతలు పాల్గొనడం జరిగింది అంగన్వాడీ టీచర్లు అనిత ధమావతి . ఆశా కార్యకర్తలుపాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



హైదరాబాద్,ఆగస్ట్7అక్షరం న్యూస్...

చింతకాని మండల పరిధిలోలితెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు నిరుపేదల ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన కాసాని.తిరుమలి 57,500/-కందిమల్ల.నాగేశ్వరరావు 60,000/-చిర్ర.ఉమా 60,000 జంగిలి. వెంకటలక్ష్మి 22,500/- మల్లెల. త్రివేణి 24,000/- జిలుగు. అప్పమ్మ 30,000/- చిన్న మండ గ్రామానికి చెందిన పర్సగాని. వెంకటేశ్వర్లు 60,000మొత్తం 314,000 లక్షలరూ.ల విలువగల 7 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నాగులవంచ గ్రామపంచాయతీ ఆఫీస్ నందు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ.. మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క గారి సిఫార్సు మేరకు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం సీఎం సహాయనిధి కింద చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో.. నాగులవంచ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కంభం వీరభద్రం, ఆలస్యం బసవయ్య, మతినేని వెంకటేశ్వర్లు, కంభం నాగయ్య, కొల్లి వెంకటేశ్వర్లు, ఎల్లంపల్లి చిన్నప్ప, కంభం నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రయోజనాలు వివరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హైదరాబాద్,ఆగస్ట్7అక్షరం న్యూస్...

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపల్ పాత కార్యాలయం నందు తల్లిపాల ముగింపు వారోత్సవాలలో వర్ధన్నపేట ఎమ్మెల్యేపాల్గొని రాలిని ప్రారంభించారు. బాలింతలకు తల్లిపాల పట్ల జరిగే వారి ప్రయోజనాలను వివరించి అంగన్వాడి పిల్లలకు దుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, డాక్టర్లు, పిల్లలు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన బోర్డు ఉపాధ్యక్షుడు జె. రామకృష్ణ





హైదరాబాద్,ఆగస్ట్7అక్షరం న్యూస్...

సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని వార్డ్ 3, గన్ రాక్ ఎంక్లేవ్, స్టాఫ్ రోడ్ సీతారం కాలని, తో పాటు వార్డ్ 1 లోని చిన్న తొకట, సంజీవయ్య నగర్ లో కంటోన్మెంట్ బోర్డ్ వైస్ ప్రెసిడెంట్ జె. రామకృష్ణ బుధవారం పర్యటించారు.స్థానికులతో అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ సమస్యను విడతల వారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఆయా కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులు లతో పాటు కంటోన్మెంట్ బోర్డు నిధులతోనే కంటోన్మెంట్ లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ అభివృద్ధికి ఒక్క రూపాయి కేటాయించడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి కంటోన్మెంట్ పై చిత్త శుద్ధి ఉంటే మిగిలిన 118 నియోజక వర్గాలకు నిధులు ఇస్తున్నట్లై కంటోన్మెంట్ నియోజక వర్గానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బిజెపి జిల్లా స్పోక్స్ పర్సన్ బి.యన్ శ్రీనివాస్, వార్డ్ అధ్యక్షులు అరుణ్, బిజెపి శంకర్, సంతోష్ కుమార్, ఏకాంబరం, అశోక్, యాదగిరి, సిద్దార్థ్, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డుకి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హైదరాబాద్,ఆగస్ట్7అక్షరం న్యూస్...

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో దుబ్బ తండ దుర్గమ్మ గుడి నుంచి గుబ్బె తండా, దుబ్బతండ మీదిగా సుమారు 3కోట్ల రూపాయల అంచనా వేయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్డుకు వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో తాండా వాసులకు రోడ్డు నిర్మించి తండావాసుల గోస తీరుస్తున్నామని తెలియజేశారు. వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలోని వాటర్ ట్యాంక్ల కోసం మున్సిపల్ చైర్మన్ అధికారులతో కలిసి వివరాలు అడిగి తెలుసుకొని చర్చించటం జరిగింది.ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ స్థాయినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్: బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



హైదరాబాద్,ఆగస్ట్7అక్షరం న్యూస్...

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేవెళ్ల సభలో ఎస్సీ డిక్లరేషన్ లో ఇచ్చిన ప్రధాన హామీలైన అంబేద్కర్ అభయ హస్తం, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలు, షెడ్యూల్ కులాల సాంఘిక సంక్షేమ వసతి గృహాల పునర్నిర్మాణం, ప్రతి ఎస్సీ కుటుంబానికి శాశ్వత ఇల్లు కోసం 5 లక్షల ఆర్థిక సాయం, ఎస్సీ హాస్టల్ల పునర్నిర్మాణానికి అవసరమైన నిధులు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలు సంవత్సరానికి 1000 కోట్లు, తదితర అంశాలకు రాష్ట్ర బడ్జెట్లో ఎలాంటి నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ సూచనల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొని బిజెపి రాష్ట్ర జిల్లా ఎస్సీ మోర్చా నాయకుల సమక్షంలో వరంగల్ జిల్లా వరంగల్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన తెలియజేసి తహసీల్దార్ కుమెమరండం అందజేయడం జరిగినది.

ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వన్నల వెంకటరమణ, బిజెపి జిల్లా పదాధికారులు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బన్న ప్రభాకర్, జిల్లా వివిధ మోర్చా అధ్యక్షులు, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు పోలేపాక మార్టిన్ లూథర్, మాదాసు రాజు, జన్ను సుబ్రహ్మణ్యం, జిలకర్ర వీరస్వామి, జన్ను ఆరోగ్యం, మంద బాబు, సుదర్శన్, నవీన్ కుమార్ బిజెపి మండలడివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ నేతన్న విగ్రహానికి పూలమాలలు వేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు రవికుమార్



హైదరాబాద్,ఆగస్ట్7అక్షరం న్యూస్...

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులతో కలిసి కొత్తవాడ లోని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నేతన్న విగ్రహానీ కి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్భుతమైన నేత కళను ప్రపంచానికి అందించిన చేనేత కార్మికులు మన దేశ ప్రతిష్టను పెంచారనీ ,అలాంటి చేనేత కార్మికులను ప్రోత్సహించడం అందరి బాధ్యత అన్నారు. ప్రభుత్వపరంగా చేనేత రంగానికి అండగా నిలిచే విధంగా నేతన్నలకు అండగా ఉంటా మన్నారు. సమగ్ర చేనేత విధానం తీసుకువచ్చి, సబ్సిడీలు పునరుద్ధరించి చేనేత కుటుంబాలను, వెలకట్టలేని నైపుణ్యం, సృజనాత్మకతకు నెలవైన చేనేతకు పునర్వైభవం తీసుకువచ్చేలా ప్రభుత్వం పని చేయాలని కోరారు.

# చిత్రోదయం

## వయనాడ్ బాధితులకు ప్రభాస్ అండ

**2కోట్ల విరాళం ప్రకటించినట్లు టీమ్ ప్రకటన**



కష్టాల్లో ఉన్నవారికి చేయూత అందించడానికి నటుడు ప్రభాస్ ఎప్పుడూ ముందుంటారు. తాజాగా ఆయన మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. కేరళలోని వయనాడ్ జిల్లాలో చోటుచేసుకున్న విషాదాన్ని దృష్టిలో ఉంచుకుని భారీ విరాళాన్ని ప్రకటించారు. ఈమేరకు కేరళ సీఎం రిలీఫ్ ఫండ్‌కు ప్రభాస్ రూ.2 కోట్లు విరాళం ఇస్తున్నట్లు ఆయన టీమ్ తెలిపింది. దీనిపై సినీ ప్రియులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. టాలీవుడ్ నుంచి అంత మొత్తంలో విరాళాన్ని చెల్లించిన హీరో ఆయనే కావడం విశేషమని నెటిజన్లు అనుకుంటున్నారు. ఆయన గొప్ప మనసుని మెచ్చుకుంటున్నారు. వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి వందలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన అందరినీ కలచివేస్తోంది. సహాయక చర్యల కోసం పలువురు సినీతారలు ముందుకొచ్చి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఆ విషాద ఘటనపై స్పందించిన చిరంజీవి, రామ్‌చరణ్ రూ.కోటి విరాళంగా ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.25 లక్షలు కేరళ సీఎం సహాయ నిధికి అందిస్తున్నట్లు తెలిపారు. హీరో సూర్య, ఆయన భార్య జ్యోతిక, సోదరుడు కార్తి సంయుక్తంగా రూ.50 లక్షలు, నయనతార - విఘ్నేశ్ శివన్ దంపతులు రూ.20 లక్షలు మలయాళ నటులు మమ్ముట్టి, ఆయన తనయుడు దుల్కర్ సల్మాన్ కలిపి రూ.35 లక్షలు, ఫహాద్ ఫాజిల్ రూ.25 లక్షలు, కమల్ హాసన్ రూ. 25 లక్షలు, విక్రమ్ రూ.20 లక్షలు, రష్మిక రూ.10 లక్షల విరాళం ప్రకటించారు. మరోవైపు నటుడు మోహన్‌లాల్ స్వయంగా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. తాను వ్యవస్థాపకుడిగా ఉన్న విశ్వశాంతి ఫౌండేషన్ ద్వారా రూ. 3 కోట్ల విరాళం బాధితుల కోసం ఇస్తున్నట్టు తెలిపారు.

## రామ్‌చరణ్ అభిమానులకు శుభవార్త

**పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో గేమ్ ఛేంజర్**



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్' మూవీ మీద ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వాని హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే వదిలిన పోస్టర్స్, 'జరగండి జరగండి..' సాంగ్ మినహా సరైన అప్డేట్ మాత్రం ఇప్పటి వరకు మేకర్స్ నుంచి రాలేదనే చెప్పుకోవాలి. ఈ విషయంలో నిరాశలో ఉన్న ఫ్యాన్స్‌కు.. ఇకపై అప్డేట్స్ బీభత్సంగా ఉంటాయనేలా హింట్ వచ్చేసింది. అవును.. ఈ సినిమాకు సంబంధించి తాజాగా మేకర్స్ ఓ అధికారిక అప్డేట్‌ను ఇచ్చారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముగించుకుని డబ్బింగ్ కార్యక్రమాలను జరుపుకుంటున్నట్లుగా.. అందుకు సంబంధించిన ఫొటోలతో మేకర్స్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థ అధికారిక ప్రకటనను విడుదల చేసింది. దీంతో ఇప్పటి వరకు ఫ్యాన్స్‌కు ఉన్న అనుమానాలు తొలగినట్లయింది. ఇంత వరకు సినిమా షూటింగ్ ఏ స్టేజ్‌లో ఉందో తెలియందు. డిసెంబర్ రిలీజ్ అంటున్నారా? డిసెంబర్‌కి నిజంగా 'గేమ్ చేంజర్' విడుదల ఉంటుందా? అనే మెగాభిమానులకు ఈ అప్డేట్ కాస్త క్లారిటీని ఇచ్చినట్లయింది. దీంతో.. 'గేమ్ చేంజర్' ట్యాగ్‌ని వారు వైరల్ చేస్తూ.. ట్రెండింగ్‌లోకి తీసుకొచ్చారు.విలక్షణ నటుడు ఎస్.జె. సూర్య కూడా ట్విట్టర్ వేదికగా ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు యమా జోరుగా జరుగుతున్నట్లుగా వెల్లడించారు. రీసెంట్‌గా హీరోయిన్ కియారా అద్వానీ పుట్టినరోజును పురస్కరించుకుని 'గేమ్ ఛేంజర్' నుంచి ఆమె లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. చూపు తిప్పుకోవటం కష్టం అనేంత బ్యూటీగా కియారా ఈ లుక్‌లో కట్టి పడేసింది. ఇక లార్జర్ దేన్ లైఫ్ చిత్రాలను అబ్బురపరిచే రీతిలో తెరకెక్కించే శంకర్ ఇప్పటి వరకు తెరకెక్కించిన సినిమాలను మించేలా 'గేమ్ ఛేంజర్'ను రూపొందిస్తున్నట్లుగా మేకర్స్ చెబుతున్నారు. 'గేమ్ చేంజర్' సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీత సారథ్యం వహిస్తున్నారు. ప్రముఖ ఆడియో కంపెనీ సారేగమ ఈ సినిమా ఆడియో రైట్స్‌ను ఫ్యాన్సీ రేటుకు దక్కించుకుంది. క్రిస్మస్ సందర్భంగా ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## భారత్‌లో ప్రసారం లేకుండా..మరోమారు ఓటిటిలోకి అన్నపూరణి

అగ్ర కథానాయిక నయనతార ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'అన్నపూరణి' నీలేశ్ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కింది. ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాల విషయంలో వివాదం తలెత్తడంతో ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ నుంచి దీనిని తొలగించిన విషయం తెలిసిందే. దాదాపు ఏడు నెలల తర్వాత ఇప్పుడీ చిత్రం తిరిగి ఓటీటీ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. సింప్లీ సౌత్ అనే ఓటీటీ ప్లాట్‌ఫామ్ వేదికగా ఆగస్టు 9 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సదరు సంస్థ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టింది. 'అన్నపూరణి ఈజ్ బ్యాక్. భారతదేశాన్ని మినహాయించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులకు ఆగస్టు 9 నుంచి ఇది అందుబాటులో ఉండనుందని పేర్కొంది. అయితే, ఇక్కడ రిలీజ్ చేయకపోవడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. నయనతార 75వ చిత్రంగా 'అన్నపూరణి' విడుదలైంది. 'ది గాడెస్ ఆఫ్ ఫుడ్' అనేది ట్యాగ్ లైన్. లేడీ ఓరియెంటెడ్ మూవీగా తెరకెక్కిన ఈ చిత్రంలో సత్యరాజ్, జై కీలక పాత్రలు పోషించారు. సంప్రదాయ కుటుంబంలో జన్మించిన అమ్మాయి.. చెఫ్‌గా ఎదగాలనే తన కలను ఎలా సాకారం చేసుకుంది? అనే కథాంశంతో దీనిని రూపొందించారు. థియేటర్లలో మిశ్రమ స్పందనలు సొంతం చేసుకొంది. జనవరి నెలలో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కాగా.. ఇందులోని కొన్ని సన్నివేశాలు మత విశ్వాసాలను దెబ్బతీసేలా ఉన్నాయంటూ పలువురు అభ్యంతరాలు వ్యక్తంచేశారు.

# అఖిల్ అక్కినేనికి కలసిరాని కాలం

**ఓ మంచి సినిమా కోసం తండ్రి నాగ్ యత్నాలు**

హీరోగా అఖిల్ అక్కినేనికి కలిసి రావడం లేదు. చిన్నప్పుడు చేసిన 'సిసింద్రీ', గెస్ట్ అప్పీరియెన్స్ ఇచ్చి 'మనం' మినహా.. అఖిల్‌కు చెప్పుకోవడానికి సరైన హిట్ ఇంత వరకు పడలేదనే చెప్పుకోవాలి. ఎలాగైనా అఖిల్‌కి ఓ బ్లాక్‌బస్టర్ ఇవ్వాలని తండ్రి నాగార్జున చేయని ప్రయత్నాలు లేవు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కి, ఎన్నో అంచనాల నడుమ విడుదలైన 'ఏజెంట్' మూవీ కూడా అఖిల్‌కు సక్సెస్‌ని ఇవ్వలేకపోయింది. ఆ సినిమా వచ్చి సంవత్సరం పూర్తయినా.. ఇంత వరకు అఖిల్ తర్వాత సినిమాకు సంబంధించి ఎటువంటి ప్రకటనా రాలేదంటే.. అఖిల్ విషయంలో అక్కినేని ఫ్యామిలీ ఎంత డైలామాలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అసలు అఖిల్ కు ఎలాంటి సినిమా పడాలి? అఖిల్‌ని ఎలా ప్రేక్షకులలో నిలబెట్టాలి? అనే ఆలోచనలో ఉన్న అక్కినేని ఫ్యామిలీ.. చివరకు ఓ నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. అఖిల్ చేయబోయే తదుపరి సినిమా కోసం.. కింగ్ నాగార్జునతో పాటు యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య కూడా రంగంలోకి దిగబోతున్నట్లుగా టాలీవుడ్‌లో టాక్ వినబడుతోంది.





నాగార్జున, నాగచైతన్యలు.. అఖిల్ తదుపరి సినిమాను నిర్మించాలనే ఆలోచనలో ఉన్నారట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి అనౌన్స్‌మెంట్ రానుందనేలా టాలీవుడ్ సర్కిల్స్‌లో వార్తలు వినబడుతున్నాయి. వాస్తవానికి 'ఏజెంట్' తర్వాత అఖిల్ చేయబోయే సినిమా యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో ఉంటుందనేలా ఏడాది కాలంగా ప్రచారం జరుగుతూనే ఉంది కానీ.. ఈ ప్రాజెక్ట్ ముందుకు వెళుతున్నట్లుగా అయితే ఎటువంటి అప్డేట్ ఇంత వరకు రాలేదు. ఆ ప్రాజెక్ట్ సంగతి ఏమోగానీ.. ఇప్పుడు ఓ యువ దర్శకుడు చెప్పిన స్టోరీ నచ్చటంతో అఖిల్‌తో సినిమా చేసేందుకు నాగార్జునతో పాటు, నాగ చైతన్య కూడా రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం. కిరణ్ అబ్బవరంతో 'వినరో భాగ్యము విష్ణు కథ' వంటి హిట్టు సినిమా తీసిన మురళీ కిషోర్ చెప్పిన కథ నచ్చడంతో.. అఖిల్ నెక్స్ట్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా ఉండబోతుందని, ఈ సినిమాకు 'లెనిన్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తోంది. అంతా సెట్టయితే.. అన్నపూర్ణ స్టూడియోస్‌కు అనుబంధంగా మనం ఎంటర్‌ప్రైజెస్ అనే బ్యానర్‌లో ఈ సినిమాను నాగార్జున, చైతన్య నిర్మించాలని చూస్తున్నారని టాక్. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తమిళ బ్లాక్ బ్లస్టర్ సూపర్ డీలక్స్ 9న విడుదల

కోలీవుడ్‌లో ఎప్పుడో విడుదలై ఘన విజయం సాధించిన మాస్టర్ పీస్ చిత్రం.. ఇన్నాళ్ల తర్వాత తెలుగులో గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమైంది. మక్కల్ సెల్వన్ విజయ సేతుపతి, 'పుష్ప' ఫేమ్ ఫహద్ ఫాసిల్ , సమంత ముఖ్య పాత్రల్లో రమ్యకృష్ణ, మిస్కిన్, గాయత్రి, భగవతి పెరుమాళ్ ఇతర ముఖ్య పాత్రల్లో నటించిన మాస్టర్ పీస్ చిత్రం 'సూపర్ డీలక్స్'. ఈ సినిమా తమిళ్‌లో బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడీ మూవీ ఆగస్ట్ 9న తెలుగులో గ్రాండ్ రిలీజ్ సిద్ధమైంది. విజయ్ సేతుపతిలోని విలక్షణతను చాటిన ఈ సినిమా తమిళ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. విజయ్ సేతుపతి ఈ సినిమాలో స్పెషల్ లేడీ క్యారెక్టర్ రోల్‌లో నటించారు. ఆయన చేసిన పాత్రకుగానూ ఎన్నో అవార్డ్స్ అందుకున్నారు. ఫహద్ ఫాసిల్, సమంత, రమ్యకృష్ణ పాత్రలు ఈ సినిమాకు మరో ప్రత్యేక ఆకర్షణ. యువన్ శంకర్ రాజా మ్యూజిక్ అందించారు. నాలుగు విభిన్న కథలను జోడించి చిత్రీకరించిన ఈ చిత్రం ఎన్నో అవార్డులను, క్రిటిక్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ అందుకుంది. తమిళంలో బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన సూపర్ డీలక్స్ సినిమా ఇప్పుడు తెలుగులోనూ ఘన విజయం సాధిస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. ఆగస్ట్ 9న టాలీవుడ్‌లో పలు సినిమాలు రిలీజ్‌కు ఉన్నప్పటికీ.. 400కి పైగా థియేటర్లలో ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.



# ఆనందో బ్రహ్మకు సీక్వెల్

తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పుడు సీక్వెల్స్‌కు, ఫ్రాంఛైజీలకు మంచి సీజన్ నడుస్తోంది. ప్రస్తుతం తెలుగులో పలు సీక్వెల్స్ సెట్స్ మీద వున్నాయి. ఇందులో ఈ భాగంగానే తాప్సీ కథానాయికగా నటించిన విజయవంతమైన హారర్ కామెడీ థ్రిల్లర్ ఆనందో బ్రహ్మకు సీక్వెల్ రాబోతుంది. ఇంతకు ముందు ఆనందో బ్రహ్మ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శక నిర్మాత మహి.వి .రాఘవ ఈ సీక్వెల్‌ను రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నాడు.ప్రస్తుతం ఆనందో బ్రహ్మకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ మొదలయ్యాయి. అయితే ఈ చిత్రం మొదటిభాగంలో నటించిన కథానాయిక తాప్సీని ఒప్పించే పనిలో వున్నాడు మహి. ఈ సీక్వెల్ కోసం ఆమెను సంప్రదించి ఒప్పించినట్లు తెలిసింది. అంతేకాదు ఈ సినిమలో ఓ యంగ్‌హీరో కూడా ముఖ్యపాత్రలో కనిపించబోతున్నాడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో ఈ చిత్రాన్ని చేయాలనే ఆలోచనలో వున్నారు దర్శక నిర్మాతలు. ఆనందో బ్రహ్మను తమిళంలో పెట్రోమాక్స్‌గా రిమేక్ చేయగా.. ఇందులో తమన్నా కథానాయికగా నటించింది.



## వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థికి ల్యాప్టాప్ అందచేత..




**ఖమ్మం/ వైరా ఆగస్టు 7 (అక్షరంన్యూస్):** వైరా లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో బీటెక్ చదువుతున్న నివాస్ కు రాయతితో కూడిన 40 వేల రూపాయల ల్యాప్టాప్ ను ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా బుధవారం ఎంకే టవర్స్ నందు అందించారు. అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ పేద విద్యార్థులు నిరుపేద విద్యార్థులనులయన్స్ క్లబ్ ఆఫ్ వైరా చేయూతనందించిందని విద్యార్థులకు రాయితీతో కూడిన ల్యాప్టాప్ లను అనేకమందికి అందించామని తెలిపారు. ఆర్థిక స్తోమత లేని విద్యార్థులకు ఫీజులు నిమిత్తం పై చదువులు కోసం ప్రోత్సహించామని అన్నారు. లాప్టాప్ అందుకున్న విద్యార్థులు చదువు పూర్తి కాగానే మరొకరికి సహాయం అందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా వైస్ ప్రెసిడెంట్ కొల్లా రాంబాబు సెక్రటరీ అబ్బూరి రమేష్ జిల్లా జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు జోన్ చైర్మన్ లు పెనుగొండ ఉపేందర్ రావ్ ఉంద్రు వరలక్ష్మి జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు చింతో జు నాగేశ్వరరావు తాటికొండ రాము కొ మిరిశెట్టి శ్రీధర్ కట్ల సురేష్ వై. బుచ్చి రామారావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ సెక్రటరీ జాల పుల్లారావు కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ వైస్ ప్రెసిడెంట్ గంగవరపు కిషన్ రాయి జాలా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఆగస్టు 7:** బాధిత కుటుంబానికి కల్లుగీత కార్మిక సంఘం ద్వారా బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. మ %శీ%దలంలోని మాదారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు బూరుగు బిక్షపతి కొద్ది రోజుల క్రితం తాటి చెట్టు ఎక్కి కల్లు తీసు చిన్న క్రమంలో ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందాడు. కల్లుగీత కార్పోరేషన్ నుండి మంజూరయిన రూ.25 వేల విలువైన చెక్కును మృతుని భార్య బూర్గు విజయ, కుమారుడు హరిప్రసాద్ కు సంఘం భాద్యులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి రావుల కిరణ్, సంఘం నాయకులు బాల్నే వెంకటయ్య, రాజయ్య, లక్ష్మీనారయణ, బిక్షపతి, పరుశరామ లు తదితరులు పాల్గొన్నారు.

## కంచనపల్లి సొసైటీలో 697 మందికి 6 కోట్ల రుణమాఫీ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 7 :** మండలంలోని కంచనపల్లి పీఏసీఎస్697 మందిరైతులకు 6 కోట్లు రుణమాఫీ కానుందని సొసైటీ చైర్మన్ చీమలపాటి రవీందర్ తెలిపారు. బుధవారం కంచనపల్లి సొసైటీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ 677 మందిలో మొదటి విడతలో రూ లక్ష లోపు రుణం కలిగిన 111 మందికి రూ.42.73 లక్షలు, రెండవ విడతలో 1.50 రుణం ఉన్న 87 మంది రైతులకు 68.79 లక్షలు రుణమాఫీ జరిగిందన్నారు. మిగతా 477 మంది రైతులకు 5 కోట్ల వరకు రుణమాఫీ జరుగుతోందని తెలిపారు. రుణమాఫీ అయిన రైతులు రె న్యువల్ చేసుకోవాలని ఆయన కోరారు

## కన్నేటి వెంకన్నకు మంత్రి పొంగులేటి నివాళులు..



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 7 (అక్షరంన్యూస్) ఖమ్మం:** కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పాలేరు నియోజకవర్గ బీ బ్లాక్ మాజీ అధ్యక్షులు, మంగళగూడెం మాజీ సర్పంచ్ కన్నేటి వెంకన్న (60) బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

## మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేత



**మెదక్, బ్యూరో, నర్సాపూర్, ఆగస్ట్ 07 ( అక్షరం న్యూస్ ):** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ పలు అభివృద్ధి పనుల గురించి రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క ను మర్యాదపూర్వకంగా కలిసిన పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ పలు బీటీ రోడ్లు బ్రిడ్జిలు అంగన్వాడి భవనాలు పలు పాఠశాలలకు ప్రహరీ గోడలు మాసాయిపేట మండల పూర్తిస్థాయిలో ఏర్పాటు తహసిల్దార్ ఎంపీడీవో కార్యాలయాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 7 (అక్షరంన్యూస్)ఫ** ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ఆధ్వర్యంలో దాదాపు 50 కార్లలో జిల్లా యాదవ ముఖ్య నాయకులు హైదరాబాద్ కు తరలి వెళ్లి రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు,,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ల ను కలిసి వినతి పత్రం ఇచ్చి ఖమ్మం జిల్లా యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని, ఖమ్మం జిల్లా యాదవులకు, కురుమలకు ఇంతవరకు రాష్ట్రస్థాయిలో ఎలాంటి ప్రాతినిధ్యం కల్పించలేదని, చట్టసభలలో కనీసం ఎమ్మెల్సీగా కానీ కూడా చేయలేదని, ఈసారి ఎలాగైనా చట్ట సభలలో ఎమ్మెల్సీగా, జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా డిసిసిబి చైర్మన్, ఖమ్మం జిల్లాలో మేయర్లు,కార్పొరేషన్ చైర్మన్, కార్పొరేటర్లు, జడ్పిటిసి ఎంపీపీగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అఖిలభారత యాదవ మహాసభ నాయకులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా రాజకీయ చైతన్యం కలిగిన జిల్లా అని, ఆ జిల్లాలోరెండు లక్షల ఓట్లు కలిగిన యాదవుల కు దశాబ్దాలు తరబడి రాజకీయ ప్రాతినిధ్యం లేదని, దీనివలన అభివృద్ధికి దూరంగా ఉంటున్నారని, ఇకనైనా రాజకీయ నాయకులు మేలుకొని, చిత్తశుద్ధితోకురుమ యాదవులకు న్యాయం చేయాలని,రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో జడ్పిటిసి ఎంపీపీలు,

చట్ట సభలలో ఎమ్మెల్సీ, రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని, ఇప్పటివరకు కురుమ యాదవులను రాజకీయంగా వాడుకున్నారే తప్పఎలాంటి అవకాశాలు ఇవ్వలేదని,రాజకీయ పార్టీలు మా వినతులను స్వీకరించి మాకు అవకాశం ఇప్పించాలని లేనియెడల రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మా ప్రభావం కచ్చితంగా ఉంటుందనితెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎర్రబోయిన వీరభద్రం దుబాకుల వెంకటేశ్వర్లు ఇమ్మడి రామనాథం, పుచ్చకాయల కృష్ణ, మొగిలి అప్పారావు దొడ్డ శ్రీను, మేకల సైదులు మారుతీ ఎట్టయ్య,మెంటం కృష్ణ పుట్ట ఉపేందర్, బరిగెల రామ్మూర్తి భారీ వీరభద్రం, బండారి మోహన్, అడ్డగోడ ఐలయ్య, దేగల ఉపేందర్ మెండెం శ్రీను, పుచ్చకాయల వెంకటేశ్వర్లు తెల్లబోయిన రమణ,బండారి

ప్రభాకర్ సత్తి వెంకన్న,మీగడ శ్రీను కన్నె

బోయిన సీతారామయ్య, సారపాక సత్యనారాయణ, గుమ్మా రోశయ్య, యనుముల రాము రుక్మిణియాదవ్, ఇమ్మడి తిరుపతిరావు, మెండెం వెంకటేష్, పగడాల మధు, దుప్పటి రవి,గూదే భద్రయ్య పల్లెబోయినశ్రీనివాస్,కంబాల ముసలయ్య,మద్దిని గుట్టయ్యచింతలచెరువు కోటేశ్వరరావు, మేకల మల్లికార్జునరావు, జోనబోయిన పాపయ్య, పొదిలి సతీష్, మాదాల లింగయ్య, కాసు మల్లేష్, పంపాద్రి,చిలకల రామకృష్ణ భారీ విజయ్, సత్తి చిట్టిబాబు మంద నాగేశ్వరరావు, నరేష్, పొదిలి భూపతి,మేకల అశోక్, మురారి లింగస్వామి పచ్చిపాల వెంకట్, శ్రీకాంత్ మాదనబోయిన శ్రీను సోమనబోయిన మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.



# జక్కంపూడి దంపతుల సేవలు చిరస్మరణీయం..





**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 7 (అక్షరంన్యూస్):** ఇటీవల మృతి చెందిన తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామ మాజీ సర్పంచ్ జక్కంపూడి దంపతుల సేవలు చిరస్మరణీయమని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం నాడు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు , సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తో కలసి గ్రామం లోని వారి నివాసానికి వెళ్లి జక్కంపూడి కృష్ణ మూర్తి ఆయన భార్య ప్రేమలత చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. వారి కుమారులు జక్కంపూడి కిషోర్, రాము లను నామ ఓదార్చి ధైర్యం చెప్పినారు, ప్రజాప్రతినిధులు గా జక్కంపూడి దంపతులు నాలుగు సార్లు సర్పంచ్ హొదాలో ఇరవై ఏళ్ళ పాటు గ్రామానికి చేసిన సేవలను అలానే తనకు జక్కంపూడి తో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నామ, సండ్ర వెంట సామినేని రామ అప్పారావు, సంకురాత్రి భాస్కర్ రావు, చంద్రశేఖర్, బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీను, బి.ఆర్.ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# భారీ వర్షానికి నిండుకుండను తలపిస్తున్న తల్లాడ రింగ్ రోడ్డు..





**- వర్షపు నీటిని బయటకు పంపించడంలో అధికారులు వైఫల్యం**

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 7 (అక్షరంన్యూస్):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి తల్లాడ రింగురోడ్డులో వర్షపు నీరు డ్రైనేజీ నుండి రోడ్డుపై పారుతున్నప్పటికీ తల్లాడ మండల అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. నిత్యం వేలాదిగా వాహనాలు వస్తుండటంతో పాటు స్థానికులు ఆ రోడ్డుపై వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. మండలానికి ప్రధాన కేంద్రంగా ఉన్న రింగ్ రోడ్డు లోనే ఈ దుస్థితి నెలకొంది. ఈ రోడ్డుపై నిత్యం మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు వస్తున్నప్పటికీ మండల అధికారుల్లో మాత్రం చలనం శూన్యం. అదేవిధంగా డివైడర్ లేకపోవడంతో అనేక ప్రమాదాలు ఇటీవల కాలంలో జరిగాయి. దీంతో మండల అధికారులు తూతూమంత్రంగా డివైడర్ మధ్యలో పూలకుండీలను పెట్టి చేతులు దులుపుకున్నారు. కనీసం ప్రమాద హెచ్చరిక, సూచిక బోర్డులు పెట్టకుండా పూలకుండీలు పెట్టి మసి పూసి మారేడు కాయచేసిన సందంగా చేస్తున్నారు. రింగు చుట్టు పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు కనిపించకుండా పిచ్చి మొక్కలు మాత్రం ఏపుగా పెరిగి పెరగటంతో దోమలు, ఈగలు స్వైర



విహారం చేస్తున్నాయి. వర్షాలు వచ్చినప్పుడు రింగ్ రోడ్డు చుట్టూ భారీగా వరద నీరు చేరుతుండటంతో పాటు ఆ ప్రాంతంలో నీరు నిల్వ ఉండటంతో డ్రైనేజీ గుంత కనిపించక అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. మండల కేంద్రానికి పట్టుకొమ్మగా ఉన్న రింగురోడ్డుని సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం లక్షలాది రూపాయలు మంజూరు చేస్తున్నప్పటికీ ఆ నిధులను ఏం చేస్తున్నారు తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. అంతేకాకుండా తల్లాడ మేజర్ పంచాయతీలో పల్లె ప్రకృతి వనంలో నాటిన మొక్కలన్ని ఎండిపోయాయి. పల్లె ప్రకృతి వనం వర్షపు నీటితో నిండి ఉంది. అయినా కూడా అటువైపు అధికారులు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. నర్సరీ నుండి వేల సంఖ్యలో పంచాయతీ మొత్తం మొక్కలు నాటితే అవి ఇప్పటివరకు నామమాత్రంగానే కనిపిస్తున్నాయి. సరైన నీరు వాటికి ఏర్పాట్లు చేయకపోవడంతో చెట్లు విరిగి కనిపించడం లేదు. కేవలం అక్కడక్కడ మాత్రమే చెట్లు మొక్కలు కనిపిస్తున్నాయి. లక్షలు హెచ్చించి పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసినప్పటికీ దాన్ని మాత్రం ప్రజలకు అందుబాటులో తేవటంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇటీవల కాలంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి చేతుల మీదుగా ఓ వెంచర్ లో మొక్కలు నాటించారు. హరితహారంలో నాటిన మొక్కల్లాగానే వీటిని కూడా పట్టించుకుంటారో లేరోనని ఆందోళనలో ప్రజలు ఉన్నారు. హరితహారం, వనమహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వాలు లక్షలాది రూపాయల వెచ్చించి మొక్కలు నాటాలని ఊరూరా ప్రచారంతోపాటు నిధులను సమకూరుస్తుంటే మండల అధికారులు తీరువల్ల ఆ పథకాలు అభాష్ పాలు అవుతున్నాయి. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న తల్లాడ మండల అధికారులపై విచారణ చేసి జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## నంబూరి వారి నిశ్చితార్థ కార్యక్రమం...

ఖమ్మం/ వైరా ఆగస్టు 7 (అక్షరంన్యూస్)వైరా లయన్స్ సభ్యులు నంబూరి రామారావు శ్రీదేవి దంపతుల కుమారుడు భార్గవ సాయి ఎంగేజ్మెంట్ జంగారెడ్డిగూడెంలో తడికమళ్ళ వారి అమ్మాయి తో నంబూరి వారు నిశ్చయ తాంబూలాలను బుధవారం అందుకున్నారు. నిశ్చితార్థ కార్యక్రమంలో పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపామురళీకృష్ణ ఉంద్రు శ్యామ్ బాబు లగడపాటి ప్రభాకర రావు చింతో జు నాగేశ్వరావు పెనుగొండ ఉపేందర రావు కొల్లా రాంబాబు తాడికొండ రాము మాదినేని దుర్గ ప్రసాద్ సునీత దంపతులు రంగాసత్య నారాయణ వాసవి దంపతులు రాయ పూడి వెంకటేష్ రజని దంపతులు నాళ్ల నాగేశ్వరావు నాగ మలేశ్వరి దంపతులు నిచ్చియాతాంబూ ల కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు.



## కన్నేటి వెంకన్న మృతి పట్ల ఖమ్మం ఎంపీ సంతాపం..

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 7 (అక్షరంన్యూస్) ఖమ్మం:** కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పాలేరు నియోజకవర్గ బీ బ్లాక్ మాజీ అధ్యక్షులు, మంగళగూడెం మాజీ సర్పంచ్ కన్నేటి వెంకన్న (60) హఠాన్మరణం పట్ల ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఉన్న ఎంపీ ఈ మేరకు మరణ వార్త తెలుసుకొని.. బుధవారం ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ.. ధైర్యంగా ఉండాలని సూచించారు.

## మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు సన్మానం



**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 7 (అక్షరంన్యూస్) :** తల్లాడ మండల పరిధిలో గల బిల్లుపాడు, మిట్టపల్లి, నూతనకల్ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, ఎంపీపీ ల బృందం బుధవారం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యను సత్తుపల్లిలో ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ మీరిచ్చిన సహకారంతో ఈ ఐదు సంవత్సరాలు మా గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోగలిగామని, భవిష్యత్తులో కూడా మీ ఆశీర్వాదం మాకు కావాలని ఈ సందర్భంగా వారు సండ్ర ను కోర ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం సండ్ర మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవ చేయడానికి పదవే అవసరం లేదని పనిచేయాలన్న తత్వం, వ్యక్తిత్వం ఉంటే చాలని అవి మీలో మెండుగా ఉన్నాయని భవిష్యత్తులో కూడా మీరు ఉన్నతమైన స్థితిలో ప్రజా సేవలో ఉంటారని అందుకు నాకు సాధ్యమైనంత మేర సహకారం అందిస్తానని ఏదేమైనా ప్రజల్లో కలిసి మమేకమై అభివృద్ధికి దోహదపడాలని సందర్భంగా ఆయన వారికి సూచించారు సన్మానించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డ శ్రీనివాసరావు రుద్రాక్ష బ్రహ్మం, బానోతు మోహన్, కోపెల కనకయ్య, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 7/అక్ష రం న్యూస్:** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎల్లారెడ్డి పట్ట ణ ఎస్సై బొజ్జ మహేష్ అన్నారు ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ నేరాల పట్ల ని ర్వహించే కార్యక్రమంలో భాగంగా పట్టణ కేంద్రంలోని జూనియర్ కళాశాల విద్యార్థు లకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగా హన కలిగి ఉండి ప్రతి ఒక్కరికి దీనిపై అవ గాహన కల్పించాలని సూచించారు ఎట్టి ప రిస్థితుల్లోనూ తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వి వరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు ఫోన్ లలో ఓటిపి ఓఎల్ఎక్స్ పేటీఎం గూగుల్ పే ఫోన్ పే కేవైసీ లను అ ప్డేట్ చేయమని వచ్చే మెసేజ్ లకు స్పందిం చకూడదని సూచించారు ఎవరైనా సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 నెంబర్ కు డయల్ చేయాలని సూచించారు ఈ కా ర్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపల్ అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొ న్నారు .

## న్యాయవాదులపై దాడులు, అక్రమ కేసులు పెట్టడం దారుణం

**- బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్ట్ - 07 (అక్షరం న్యూస్):** దేశంలో దేవాలయాలుగా పిలిచే న్యాయస్థానంలో విధి నిర్వహణలో పాల్గొనే న్యాయవాదులపై పోలీసులు దాడులు చేసి, అక్రమ కేసులు పెట్టడం దారుణమని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. బుధవారం సిరిసిల్లలో న్యాయవాదిపై అక్రమ కేసు, జనగామలో న్యాయవాద దంపతులపై పోలీసుల దాడికి నిరసనగా కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదుల అక్రమ కేసులపై, దాడులపై నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ చట్టాలను అమలు చేయాల్సిన పోలీసులే న్యాయవాదులపై దాడులు చేసి అక్రమ కేసులు బనాయించడం దారుణమని, సిరిసిల్లలో సీనియర్ న్యాయవాది సురభి సత్యనారాయణ పై అక్రమ కేసు పెట్టడం, వేములవాడలో సీనియర్ న్యాయవాది తిరుమల గౌడ్ పై అక్రమ కేసు పెట్టడం, మిగతా న్యాయవాదులు పోలీస్ స్టేషన్లకు వెళ్లిన సందర్భంలో వారిని నిర్బంధించి, బెదిరించడం దారుణమని, కోర్టులో కేసు వేసి నిరంతరం శ్రమించి కేసు గెలిచే వరకు పోరాడే వ్యక్తి న్యాయవాదని అలాంటి న్యాయవాదులపై దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించి బెదిరింపులకు గురి చేయడం పట్ల బార్ అసోసియేషన్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదులపై అక్రమ కేసులు దాడులను గుర్తించి, న్యాయవాద రక్షణ చట్టాన్ని కఠినంగా రూపొందించాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవదూత రజనీకాంత్, ఉపాధ్యక్షులు ప్రతాప సంతోష్, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల గౌడ్, రేగుల దేవేందర్, విద్యాసాగర్ రావు, పిట్టల మనోహర్, కిషోర్ రావు, అంజయ్య, గడ్డం సత్యనారాయణరెడ్డి, కేశన్నగారి గోపికృష్ణ, పురుషోత్తం, పిల్లి మధు, పరశురాం, నాగుల సంపత్, పుప్పాల బాను, జెట్టి శేఖర్, పారువేల్ల శ్రీనివాస్, పంపరి శంకరయ్య, గుజ్జే మనోహర్, నరాల శ్రీనివాస్, భీమా మహేష్ బాబు, గడ్డం హనుమాన్లు, కనికరపు శ్రీనివాస్, సాగరం శ్రీధర్ మహిళ న్యాయవాదులు సుజాత అన్నపూర్ణ ఉన్నారు.

## ఎంసిహెచ్ కు వైద్యం కోసం బాలింతలు, చిన్నారులకు వరద కష్టాలు

**- చినుకు పడితే చాలు...ఆసుపత్రి జలదిగ్బంధమే బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: యెర్రా కామేష్**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఆగస్టు.07/ అక్షరం న్యూస్:** రెండు నుండి కురుస్తున్న వర్షాలకు రామవరంలోని మాతాశిశు కేంద్రానికి రహదారి లేకుండా బాలింతలు, చిన్నారులు వైద్యం కోసం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు. వరదల వల్ల బాలింతలు, చిన్నారులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని ఆయన ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో ఉన్న ఏకైక మాతాశిశు కేంద్రానికి రోజు సుమారు రెండు వందల మంది వైద్య సేవల కోసం వస్తుంటారని, అదేవిధంగా జిల్లాలో ఏకైక ఆసుపత్రి కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి గర్భిణీలు ఇక్కడకి వచ్చి డెలివరీలు చేపించుకుంటారని తెలిపారు. బుధవారం ఉదయం నుండి కురుస్తున్న వర్షాలకు ఆసుపత్రిలో ఉన్న రోగులు బయటకు వెళ్ళడానికి, బయట నుండి రోగులు లోపలకు రావడానికి రహదారి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. వంతెన మీదకు మోకాళ్ళ లోతు నీళ్ళు చేరడంతో రోగులు నానా ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని విమర్శించారు. కోట్ల రూపాయల నిధులు వెచ్చించి నిర్మించిన ఆసుపత్రి చిన్నపాటి వర్షానికే రహదారి లేకుండా వుండటం అంటే పాలకులకు, అధికారులకు పేద ప్రజల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతోందన్నారు. తక్షణమే ప్రభుత్వం,జిల్లా అధికారులు స్పందించి భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జమల్ పాషా, మురళి, సయ్యద్ పాషా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో భద్రాద్రి జిల్లా అథ్లెట్లకు 6 పతకాలు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 7 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్, సరూర్ నగర్ స్టేడియం లో 7 వ తేది న జరిగిన రాష్ట్ర జవెలిన్ డే అథ్లెటిక్స్ చంపియన్షిప్ లో భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెట్లు 10 మంది పాల్గొని 6 పతకాలు గెలుపొందారు. ఇందులో మూడు బంగారు పతకాలు ,రెండు రజిత పతకాలు ,ఒక కాంశ్య పతకం గేలుపొందారని బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు .భద్రచలం కు చెందిన ఎస్ కె. అమ్రిన్ ,జవెలిన్ త్రో లో 16 సంవత్సరాల విభాగం లో బంగారు పతకం ,టి .శ్రీతేజ ,జవెలిన్ త్రో 18 సంవత్సరాల విభాగం లో బంగారు పతకం ,గండుగులపల్లి కి చెందిన ఎం.మసురేఖ జవెలిన్ త్రో కిడ్స్ విభాగం లో బంగారు పతకం , పాల్వంచ కు చెందిన స్ .మహేశ్వరీ ,జవెలిన్ త్రో మహిళ విభాగం లో రజిత పతకం ,కొత్తగుడెం కు చెందిన జె .దీక్షిత్ 100 మీటర్ల పరుగుపందెం 16 సంవత్సరాల విభాగం లో రజిత పతకం ,భద్రచలం కు చెందిన ఎం.శ్రీవిద్య దౌర 400 మీటర్ల పరుగుపందెం 14 సంవత్సరాల విభాగం లో కాంశ్య పతకం గేలుపొందారని ఈ సందర్భముగా జిల్లా అథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్ ,భద్రచలం అథ్లెటిక్ కోచ్ జన్ను గిరిప్రసాద ,కోచ్ లు మల్లికార్జున , పీడీ శ్వేత లను రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరి కె.సారంగపాణి ,అర్గనైజింగ్ సెక్రటరి పి .వెంకటేస్వరరెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యకులు గొట్టపు రాధాకృష్ణ అభినందిచారు .

## ముఖ్యమంత్రి పర్యటించే స్థలాన్ని పరిశీలించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**ఖమ్మం/ వైరా ఆగస్టు 7 (అక్షరంన్యూస్):** ఆగస్టు 15న నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి వైరాపర్యటనలో భాగంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు నందు డాంబర్ వెంచర్ స్థలాన్ని పరిశీలిస్తున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ స్థలం అనుకూలంగా ఉందా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 15వ తేదీన తొలిసారిగా రైతు సమావేశంలో వైరాలో ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొదుల హరినాథ్, కట్ల సంతోష్, పమ్మి అశోక్, పల్లపు కొండలు, ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాస్,ఏ సి పి డి ఎస్ పి వెంకటేష్,వైరా సీఐవిద్యాసాగర్, ఆర్ అండ్ బి డి ఈ మోడేపల్లి రమేష్, వైరా ఎమ్మార్వో శ్రీనివాస్, వైరా ఎస్సైవంశీకృష్ణ భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- సైబర్ క్రైమ్ ఏసీపీ**

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 7 (అక్షరంన్యూస్):** పెట్టుబడులు–అధిక లాభాల ముసుగులో సైబర్ కేటుగాళ్లు వేసే వలలో పడి మోసపోవద్దని సైబర్ క్రైమ్ ఏసీపీ సిహెచ్ ఆర్. వి. ఫణిందర్ అన్నారు. బుధవారం నగరంలోని కృషవేణి జూనియర్ కాలేజ్ లో నిర్వహించిన సైబర్ మోసాలపై అవగాహన సదస్సులో ఏసీపీ మాట్లాడుతూ..ఇటీవల ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట మోసపోయినట్లు పలువురు సైబర్‌క్రైమ్ పోలీసు స్టేషన్లలో చేస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా వుండాలని సైబర్ క్రైమ్ మోసాలు గురించి వివరించారు. ముఖ్యంగా అపరిచిత లింక్‌లు, వెబ్‌సైట్లు, అప్లికేషన్స్, మెసేజ్ లను నమ్మకూడదని తెలిపారు. ఈ తరహా సైబర్ మోసానికి గురైతే (Cyber Crime Helpline) వెంటనే 1930కి కాల్ చేయడం లేదా cybercrime.gov.inలో రిపోర్ట్ చేయాలని పెర్కొన్నారు. పార్ట్ టైమ్ జాబ్స్ పేరుతో టాస్క్‌లు పూర్తి చేస్తే డబ్బులు ఇస్తామంటూ నమ్మబలుకుతారని, ఈ విధానంలో తొలుత కొంత మొత్తాన్ని పెట్టి, ఏదైనా టాస్క్ చేయమని చెబుతారని అన్నారు. అది కూడా వీడియోకు లైక్ చేయడం లేదా వాట్సప్, ఇన్‌స్టాలో ఏదైనా అకౌంట్‌ను ఫాలో చేయడం లాంటి సింపుల్ టాస్క్‌లు ఉంటాయి. దీంతో ప్రజలు దీనికి త్వరగా ఆకర్షితులవుతున్నారని తెలిపారు. మొదటి డబ్బులు ఇచ్చినట్లే ఇచ్చి, భారీగా పెట్టుబడి పెట్టిస్తారని, తీరా చివరికి మోసం చేస్తారని అన్నారు. కాబట్టి ఇలాంటి పార్ట్ టైమ్ జాబ్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు ట్రేడింగ్ ద్వారా ఆర్థిక లాభాలు పొందవచ్చని వెబ్‌సైట్, అప్లికేషన్స్ ద్వారా సైబర్ నేరగాళ్లు బాధితులకు మెసేజ్ చేస్తారు. ముందుగా నిందితులు బాధితుడి ఖాతాలో సొమ్ము జమచేసి పెట్టుబడి పెట్టాలని సూచిస్తారు. తద్వారా లాభాలు వచ్చేలా చేస్తారు. ఇది నమ్మిన బాధితులు సొంత డబ్బులను భారీగా పెట్టుబడి పెట్టి. వాటి లాభాలు విత్‌డ్రా చేసుకునేందుకు ప్రయత్నిస్తే.. లాభం ఎంత వచ్చిందో అంత మొత్తం ఇన్వెస్ట్ చేయాలని నేరగాళ్లు సూచిస్తూ మోసం చేస్తున్నారని, ఇలాంటి లింకులు, మెసేజ్ లకు స్పందించి మోసపోవద్దని సూచించారు. ఎట్టి పరిస్థితులలో అపరిచిత ఫోన్ కాల్స్ మన సమాచారం పిన్ నెంబర్లు ఓటీపీ లు చెప్పరాదని, సోషల్ మీడియా వాడే వారు స్ట్రాంగ్ పాస్ వర్డ్ పెట్టుకోవాలి ప్రొఫైల్ లాక్, తదితర విషయం లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఖమ్మం టూ టౌన్ సిఐ బాలకృష్ణ పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్టు నాయిని మదనయ్య ఆత్మహత్య...







**- విషాదంలో గోదావరిఖని జర్నలిస్టులు**

**జ్యోతి నగర్ ఆగస్టు 7 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** గోదావరిఖని లో సీనియర్ జర్నలిస్టు వార్త స్టాఫ్ రిపోర్టర్ నాయిని మధునయ్య ఇక లేరు. గురువారం తెల్లవారుజామున తన ఇంట్లో ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఉదయాన్నే ఈ సంఘటన తెలిసిన గోదావరిఖని జర్నలిస్టులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. 1991 నుంచి ఉదయం దినపత్రికలో పనిచేసిన మధునయ్య ఆ తర్వాత ఆంధ్రప్రభ సిటీ కేబుల్ ప్రజాతంత్ర ఆంధ్రజ్యోతి నమస్తే తెలంగాణ పత్రికల్లో వివిధ డేట్ లైన్ లో పని చేశారు. జర్నలిస్టుగానే కాకుండా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడిగా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ లో జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్ర నాయకుడిగా జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఉన్నారు. సింగరేణి ఆర్జీవన్ లో పనిచేస్తూ రెండు సంవత్సరాల క్రితం రిటైర్ అయ్యారు ఆ తర్వాత పూర్తిస్థాయిలో ఆయన జర్నలిస్టుగా కొనసాగారు. జర్నలిస్టుగా ఉన్న సమయంలో యూనియన్ల పిలుపుమేరకు అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు రాష్ట్ర జాతీయ సదస్సులకు హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమంలో కూడా మర్చిపోలేని పాత్ర పోషించారు. జర్నలిజం లో మే కాకుండా వివిధ సాహిత్య సాంస్కృతిక సభలు సమావేశాలు కూడా నిర్వహణలో ఆయన ముందున్నారు. ఆయన మరణ వార్త తెలుసుకొని రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ ఆస్పత్రిలో ఆయన మృతదేహాన్ని సందర్శించారు ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మధున్నయ్యకు ఇద్దరు కొడుకులు కూతురు ఉన్నారు. మధునయ్య శ్రద్ధాంజలి ఘటించిన వారిలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ బిజెపి నేత కందుల సంధ్యారాణి కౌశిక హరి దీటి బాలరాజు మిర్యాల రాజిరెడ్డి పాత పెల్లి ఎల్లయ్య కొంకటి లక్ష్మీనారాయణ గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ కార్యదర్శి శ్యాంసుందర్ జర్నలిస్టులు అల్లంకి లచ్చయ్య వేల్పుల నారాయణ వంశీ రవీందర్ రెడ్డి మారుతి జక్కం సత్యనారాయణ మాదాసు రామ్మూర్తి దయానంద్ గాంధీ కోల లక్ష్మణ్ మాధవరావు తగరపు శంకర్ మామిడి కుమారస్వామి జేమ్స్ రెడ్డి వాసు కేపీ కుమార్ మాజీ కరస్పాండెంట్లు మొక్క రాజయ్య సమ్మరావు పారుపల్లి రాజలింగం తదితరులు సంతాపం ప్రకటించారు. ఆయన మరణం తీరని లోటు అని ప్రముఖ రచయిత తుమ్మేటి రగోతంరెడ్డి, రామకిషన్ సిహెచ్ ఉపేందర్ రామ్ శంకర్ మంగళపల్లి రామనారాయణ అన్నారు. కాగా మదనయ్య ఆర్థిక ఇబ్బందులు అప్పుల వల్ల ఆత్మహత్య చేసుకున్నట్టు లేఖ రాశారు. గురువారం తెల్లవారుజామున వార్త దినపత్రికలో వచ్చిన తన వార్తల్ని కట్ చేసి వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేశారు. ఆ తర్వాత ఆయన మరణ వార్త తెలిసింది.

# రైతురుణ మాఫీ సమస్యపై అధికారులు స్పందించాలి

**- సాంకేతిక సమస్యను సత్వరమే అధిగమించి రైతులకు న్యాయం చేయాలి**

**- బ్యాంకు అధికారులతో సమావేశమైన సిపిఐ జిల్లా కార్యదర్శి :ఎస్.కే.సాబీర్ పాషా**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.07/ అక్షరం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణాలు మాఫీ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యపై బ్యాంకు అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. రుణమాఫీ వర్తించక ఇబ్బందులు పడుతున్న లక్ష్మీదేవిపల్లి మండలంలోని రేగళ్ల, బంగారుచెలక, మైలారం తదితర గ్రామాలకు చెందిన రైతులతో కలిసి విధవారం పట్టణంలోని ఐవోబీ బ్యాంకును సందర్శించి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇతర బ్యాంకుల్లో లక్ష లోపు రుణం తీసుకున్న రైతులకు రుణ మాఫీ జరిగిందని, సాంకేతిక కారణాలతో ఐవోబీ బ్యాంకులో ఖాతాలు ఉన్న సుమారు 300మందికి పైగా రైతులకు మాఫీ వర్తించకపోవడంతో రైతులు ఆందోళనకు గురి అవుతున్నారని తెలిపారు. రుణమాఫీ జరగకపోవడం వల్ల కొత్త రుణాలు తీసుకునే పరిస్థితి లేకుండాపోయిందని, దీంతో సాగుభారం మోయలేక రైతులు సంకటస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికే రైతులు ఈ సమస్యను కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు దృష్టికి తెచ్చారని, రాష్ట్ర స్థాయి అధికారులకు సమస్యను కూనంనేని వివరించి పరిస్కారానికి కృషిచేస్తున్నారని తెలిపారు. బ్యాంకును సందర్శించిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు దీటి లక్ష్మీపతి, రైతులు లాలు, భిక్కు, భీమ్లా, హరి, నూనావత్ జగ్గు, మంగ్యా తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609